# పెన్ పవర్

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టీ. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 318 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం మంగళవారం 22 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 318 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM TUE 22 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




## 2028 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా కుప్పం

- కుప్పంలో వివిధ పథకాల లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- సూపర్ సిక్స్, సంజీవని పథకాల అమలు తీరుపై ఆరా
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా సంజీవని కార్యక్రమం విస్తరణకు ప్రణాళిక
- వ్యవసాయం, పర్యాటకం, మౌలిక వసతులపై అధికారులకు కీలక ఆదేశాలు

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు

- మిగతా 2లో



## టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం..


### మంత్రి లోకేశ్ మాస్ వార్నింగ్

- స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడికి దిగారంటూ లోకేశ్ ఆగ్రహం
- దైవం వంటి గురువులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- దేశానికి వన్నె తెచ్చిన క్రీడాకారులను జగన్ అవమానిస్తున్నారని ఆరోపణ
- రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని విమర్శ
- ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి రావొద్దని హితవు

- మిగతా 2లో

## శబరిమలలో ప్రసాదం కొరత..

### హైకోర్టుకు వెళ్తానన్న మంత్రి




పెన్ పవర్ డెస్క్: సుప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయంలో ప్రసాదం కొరతపై కేరళం ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు మధ్య వివాదం ముదిరింది. భక్తులకు సరిపడా

- మిగతా 2లో



## విజయవాడలో 'శాప్' వద్ద ఉద్రిక్తత..

# టీచర్లు వర్సెస్ వైసీపీ..

### తోకలు కత్తిరిస్తానంటూ చంద్రబాబు ఫైర్

- విజయవాడ శాప్ కార్యాలయం వద్ద స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైసీపీ నేతల దాడి యత్నం
- తమ నియామకాలు పారదర్శకమని చెప్పేందుకు వచ్చిన టీచర్లు.. అక్రమాలంటూ వైసీపీ నిరసన
- ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం, రౌడీయిజం చేస్తే తోకలు కత్తిరిస్తామని హెచ్చరిక
- గురువులపై దాడులను సహించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టీకరణ
- ప్రతిపక్షానికి దమ్ముంటే ఆధారాలతో అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి

పెన్ పవర్ డెస్క్:విజయవాడలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) కార్యాలయం వద్ద మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులపై వైసీపీ నేతలు దాడికి యత్నించారన్న ఆరోపణలపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం పర్యటనలో ఉన్న ఆయన ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాలను ఏమాత్రం ఉపేక్షించేది లేదని, అలాంటి చర్యలకు పాల్పడేవారి తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. గురువులపై దాడులకు దిగడాన్ని ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తీరుతామని స్పష్టం చేశారు.

**శాప్ కార్యాలయం వద్ద ఏం జరిగింది?**

మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ నేతలు కొద్ది రోజులుగా విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, తమ నియామకాలు అత్యంత పారదర్శకంగా జరిగాయని, తమ సర్టిఫికెట్లు, సాధించిన పతకాలు అన్నీ నిజమైనవని స్పష్టం చేసేందుకు స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులు సోమవారం విజయవాడలోని శాప్ కార్యాలయానికి చేరుకున్నారు. క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్, ఎండీలను కలిసి తమ

- మిగతా 2లో




## స్టాలిన్ ఓటమి నన్ను షాక్‌కు గురిచేసింది

- విజయ్ పాలనపై అప్పుడే మాట్లాడటం సరికాదన్న ప్రకాశ్ రాజ్
- బీజేపీ పతనానికి సమయం ఆసన్నమయిందని వ్యాఖ్య
- తనకు కూడా మోదీనే ప్రధానమంత్రి అన్న ప్రకాశ్ రాజ్

- మిగతా 2లో

## ఏపీలో జూడాలకు గుడ్ న్యూస్ చెప్పిన కూటమి ప్రభుత్వం

- ఏపీలో జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్ల స్టైఫండ్ పెంపు
- ఎంబీబీఎస్, బీడీఎస్ ఇంటర్న్‌లకు 10 శాతం పెరుగుదల
- పీజీ విద్యార్థులకు 5%, సూపర్ స్పెషాలిటీ వారికి 3.5% పెంపు
- ప్రభుత్వంపై ఏటా రూ.34.08 కోట్ల అదనపు ఆర్థిక భారం
- 2026 జనవరి 1 నుంచే పెంపు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడి




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి స్టైఫండ్‌ను పెంచుతూ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.

- మిగతా 2లో

## బంగాళాఖాతంలో వాయుగుండం..

# ఏపీలో 4 రోజులు భారీ వర్షాలు

- బంగాళాఖాతంలో అల్పపీడనం, వాయుగుండంగా బలపడే అవకాశం
- రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- పలు కోస్తాంధ్ర జిల్లాలకు విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచన
- లోతట్టు ప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం




పెన్ పవర్ డెస్క్:బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ప్రస్తుతం కేంద్రీకృతమై ఉన్న

- మిగతా 2లో



## చైనాకు భారత ఎగుమతులు జోరు..

### 40 శాతం వృద్ధి!

- చైనాకు భారీగా పెరిగిన భారత ఎగుమతులు
- గత ఐదు నెలల్లో దాదాపు 40 శాతం వృద్ధి నమోదు
- ఎలక్ట్రానిక్స్ వస్తువుల ఎగుమతుల్లో గణనీయమైన పెరుగుదల
- ఏఐ, డేటా సెంటర్ల వల్లే డిమాండ్ పెరిగిందంటున్న నిపుణులు
- అయినప్పటికీ వాణిజ్య లోటులో పెద్దగా మార్పు లేని వైనం

పెన్ పవర్ డెస్క్:భారత్ నుంచి చైనాకు ఎగుమతులు అనూహ్యంగా వృద్ధి చెందుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో (ఏప్రిల్-ఆగస్టు) చైనాకు భారత ఎగుమ తులు సుమారు

- మిగతా 2లో

## కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ కొనసాగుతున్న భూసర్వే..

### రంగంలోకి రెవెన్యూ అధికారులు

- ఎర్రవల్లిలో భూములపై కొనసాగుతున్న రెవెన్యూ సర్వే
- సర్వే నంబర్ 325పై అధికారుల ప్రత్యేక దృష్టి
- మొత్తం 388 ఎకరాల భూముల పరిశీలన
- శాటిలైట్ మ్యాపింగ్‌తో భూముల హద్దుల పరిశీలన
- ఆక్రమణలని తేలితే భూముల స్వాధీనానికి చర్యలు

- మిగతా 2లో



## మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్



- పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన
- ఫక్రుద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం
- పిఠాపురంలో రూ. 6 కోట్లతో 11 చెరువుల ఆధునీకరణ
- గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చే ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల అభివృద్ధి

- మిగతా 2లో

## అఫ్ఘానిస్థాన్‌పై పాక్ వైమానిక దాడులు..

# 28 మంది మృతి..!



పెన్ పవర్ డెస్క్:అఫ్ఘానిస్థాన్‌పై సోమవారం పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 28 మంది ఉగ్రవాదులు మరణించినట్లు పాక్ ప్రకటించగా.. ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారని అఫ్ఘాన్ వెల్లడించింది. గత కొన్ని నెలలుగా

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# డాక్టరమ్మ ఆపరేషన్ సక్సెస్ చేస్తుందా? భీమిలీ నుంచి గట్టెక్కుతారా?

భీమిలి నియోజకవర్గ సమన్వయకర్తగా బొత్స అనూష ను నియమిస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు నియామకంజరిగినట్లు వైసీపీ నుంచి అధికారిక ప్రకటన తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది. భీమిలీ నియోజకవర్గ ఇన్ ఛార్జిగా... చిన్న శ్రీను పార్టీని వీడటంతో ఆయన స్థానంలో బొత్స అనూషను నియమించాలని జగన్ నిర్ణయించారు. మొన్న బొత్సతో సమావేశమై వన్ టూ వన్ చర్చించిన తర్వాత జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. భీమిలీ నియోజకవర్గం వైసీపీ ఇన్ ఛార్జిగా బొత్స అనూష వ్యవహరించనున్నారు. అయితే బొత్స అనూష ఎంపిక భీమిలి నియోజకవర్గంలో సరైన ఎంపికేనా? అన్న చర్చ జరుగుతుంది. అక్కడ బలమైన టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు ఉన్నారు. అలాంటి చోట రాజకీయ అరంగ్రేటం చేస్తున్న బొత్స అనూష ఏ మేరకు విజయం సాధిస్తారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సొంత పార్టీలోనే ఈ రకమైన అభిప్రాయం వ్యక్తమవుతుంది.

**బొత్స వారసురాలిగా...**

బొత్స అనూష కాపు సామాజికవర్గం నేత కావచ్చు. బొత్స రాజకీయ వారసురాలిగా ఆమె రాజకీయ ఓనమాలు భీమిలి నుంచి నేర్చుకోవాల్సి ఉంది. తొలుత విజయనగరం జడ్పీ ఛైర్మన్ గా బొత్స అనూషను ఎంపిక చేయాలని నిర్ణయించారు. అయితే చిన్న శ్రీను పార్టీ మారిన తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో బొత్స అనూషకు భీమిలీ బాధ్యతలను అప్పగించడం సబబేనా? అన్న ప్రశ్న అందరిలోనూ కలుగుతుంది. తొలుత గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు వంటి పేర్లను పరిశీలించినప్పటికీ వారికంటే కొత్త వారినే ఎంపిక చేయడం మంచిదని జగన్ భావించారు. అయితే భీమిలీలో కాపు సామాజికవర్గం ఓటర్లు ఎక్కువ. జనసేన, టీడీపీ కలసి ఉంటే అక్కడ నెగ్గుకు రావడం కష్టమే. ఈ పెను సవాల్ నుంచి ఈ డాక్టర్ బొత్స అనూష ఎలా బయటపడతారన్నది సందేహంగా మారింది.

**మజ్జి శ్రీనివాసరావు నిష్క్రమణతో ...**

ఇప్పటివరకు భీమిలి ఇన్ ఛార్జ్ గా ఉన్న మజ్జి శ్రీనివాసరావు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆ స్థానాన్ని భర్తీ చేస్తూ పార్టీ శ్రేణులు చెల్లాచెదురు కాకుండా చూడటానికి జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉత్తరాంధ్రలో బొత్స కుటుంబానికి పట్టుంది. ఆయనకు వ్యక్తిగతంగా బలముంది. మరొకవైపు సీనియర్ నేత కావడం, కాపు సామాజికవర్గం కావడంతో ఆర్థికంగా, సామాజికవర్గం పరంగా బలంగా కనిపిస్తుంది. విజయనగరం, విశాఖపట్నం జిల్లాల రాజకీయాల్లో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబానికి గట్టి పట్టుంది. బొత్స కుటుంబానికి చెందిన వ్యక్తిని ఇక్కడ పెట్టడం వల్ల స్థానిక క్యాడర్ కూడా కదలకుండా పార్టీ వైపే ఉంటుందని అధిష్టానం భావించింది. డాక్టర్ బొత్స అనూష వైద్య విద్యను అభ్యసించి, ఇటీవలే రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నారు. మహిళా, యువ కోటాలో ఆమెను రంగంలోకి దించడం ద్వారా ప్రతిపక్ష నేత గంటా శ్రీనివాసరావును ఢీకొట్టేందుకు వైసీపీ ఒక కొత్త అస్త్రాన్ని ప్రయోగించినట్లయింది. వాస్తవానికి బొత్స అనూష విజయనగరం జిల్లా పరిషత్ పీఠంపై ఆసక్తి చూపించగా, ఆమెను భీమిలికి పంపడంపై భిన్నమైన విశ్లేషణలు వస్తున్నాయి. అయినప్పటికీ, నియామకం జరిగిన వెంటనే బొత్స అనూష తన తండ్రి బొత్స సత్యనారాయణతో కలిసి స్థానిక క్యాడర్ ను కలుపుకుంటూ భీమిలిలో పార్టీ బలోపేతానికి పూర్తి స్థాయిలో రంగంలోకి దిగారు. మరి ఈ డాక్టర్ భీమిలిలో వైసీపీని ఎలా ఆపరేషన్ చేస్తారన్నది చూడాలి.

## శబరిమలలో ప్రసాదం కొరత..

- మొదటి పేజి తరువాయి

ప్రసాదం లేకపోవడంపై కేరళం మంత్రి మురళీధరన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిర్వహణ లోపం వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తిందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అవసరమైతే హైకోర్టుకు వెళ్తానని అన్నారు. ప్రసాదం కొరత ఏర్పడటంతో ఆదివారం పంపిణీని పరిమితం చేసిన సంగతి తెలిసిందే. ప్రతి యాత్రికుడు ఒక అరవణ పాయసం, మూడు అప్పం ప్యాకెట్లను మాత్రమే కొనుగోలు చేసేందుకు అనుమతిచ్చారు. ప్రసాదం కౌంటర్లను మధ్యాహ్నం 1.30కే మూసేశారు. తిరిగి 5 గంటలకు మళ్లీ తెరిచారు. దీంతో భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ తరహా పరిస్థితులు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా ఉండాలంటే.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని మంత్రి మురళీధరన్ అన్నారు. ముఖ్యమంత్రి వి.డి. సతీశన్‌తోనూ మాట్లాడి.. విచారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కోరనున్నట్లు చెప్పారు. అయితే, కన్ని నెలలో స్వామిని దర్శించుకునే భక్తుల కోసం దాదాపు 2.6 లక్షల డబ్బాల ప్రసాదాన్ని ముందే సిద్ధం చేసినట్లు దేవస్థానం అధికారులు చెబుతున్నారు. గతేడాది కంటే 50 వేల డబ్బాలు అధికంగానే తయారు చేశామని, సీజను ప్రారంభం కాకముందే భక్తుల సంఖ్య పెరిగిపోవడంతోనే ఈ సమస్య తలెత్తిందని తెలిపారు. సోమవారం నాటికి కేవలం 14 వేల డబ్బాలు మాత్రమే మిగిలి ఉన్నట్లు చెప్పారు. ప్రసాదం తయారీ కేంద్రాన్ని ఆధునీకరిస్తున్నందువల్లే కొరత ఏర్పడిందని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు చెబుతుండటంపై మంత్రి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పనులు ఎలా చేపడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శబరిమల యాత్ర నేపథ్యంలో.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న ఉద్దేశంతో ముందస్తుగా ప్రసాదం తయారీ కేంద్రాన్ని ఆధునీకరిస్తున్నట్లు దేవస్థానం బోర్డు తెలిపింది.

## కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ కొనసాగుతున్న భూసర్వే.. రంగంలోకి రెవెన్యూ అధికారులు

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై రెవెన్యూ అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు. ఎర్రవల్లితో పాటు వెంకటాపూర్, వరదరాజుపూర్ సరిహద్దుల్లో ఉన్న భూములను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో నిలిచిన సర్వే.. సోమవారం ఉదయం తిరిగి ప్రారంభమైంది. సర్వే నంబర్ 325 పరిధిలో ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూములపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మొత్తం 388 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూముల్లో ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? ప్రస్తుతం ఎవరి అధీనంలో ఉంది? ప్రైవేటు పట్టా భూములు ఎంతమేర ఉన్నాయి? అనే వివరాలను సేకరిస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సేవ్యానాయక్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, స్థానిక తహసీల్దార్లతో కూడిన ప్రత్యేక బృందాలు సర్వేలో పాల్గొంటున్నాయి. శాటిలైట్ మ్యాపింగ్, ఆధునిక సాంకేతికతతో పాటు పాత రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తూ భూముల హద్దులను నిర్ధారిస్తున్నారు. సర్వే నంబర్ 325 పరిధిలో భూములు ఉన్న 100 మందికి పైగా రైతులకు ఇప్పటికే అధికారులు నోటీసులు ఇచ్చారు. పట్టాదార్ పాస్‌పుస్తకాలు, ఇతర యాజమాన్య పత్రాలతో సర్వే ప్రాంతానికి రావాలని సూచించారు. ఫామ్‌హౌస్ పరిసర భూముల కేటాయింపులు, ధరణి రికార్డుల్లో అక్రమాలపై ఇటీవల అసెంబ్లీలో చర్చ జరిగిన నేపథ్యంలో ఈ విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సర్వే పూర్తయ్యాక సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి అందజేయనున్నారు. ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములు ఆక్రమణకు గురైనట్లు తేలితే.. నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# 2028 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా కుప్పం

- మొదటి పేజి తరువాయి

అందుకుంటున్న లబ్ధిదారులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా వంటి పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలు, వాటితో కుటుంబంలో వచ్చిన ఆర్థిక మార్పుల గురించి లబ్ధిదారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, కుప్పంలోని యువ పారిశ్రామికవేత్తలతో సమావేశమై వారికి ప్రభుత్వ ప్రోత్సాహంపై భరోసా ఇచ్చారు. పైలట్ ప్రాజెక్టుగా అమలవుతున్న సంజీవని సేవల లబ్ధిదారులతో మాట్లాడి, పథకం పనితీరుపై ఆరా తీశారు. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవాలనే లక్ష్యంతో, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే మా ప్రభుత్వ ధ్యేయం" అని స్పష్టం చేశారు.

**అభివృద్ధి పనులపై సమీక్ష, అధికారులకు ఆదేశాలు**

కుప్పంలో జరుగుతున్న మౌలిక వసతుల కల్పనపై స్థానికులతో సీఎం చర్చించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. జల్ జీవన్ మిషన్ పనుల కోసం కొత్త రోడ్లు వేయడానికి ముందే పైప్‌లైన్లు వేయాలని, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**కుప్పం దేశానికే ఆదర్శం**

"2028 నాటికి కుప్పం నియోజకవర్గాన్ని కార్బన్ న్యూట్రల్‌గా మార్చడమే లక్ష్యం. ఈ ఏడాది డిసెంబరు నాటికి ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయాలి. వ్యర్థాలను సంపదగా మార్చి, పచ్చదనాన్ని 80 శాతానికి పెంచి కుప్పాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. వ్యవసాయ వ్యయం తగ్గించి, రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు రచిస్తామని, పర్యాటకంగానూ కుప్పాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. జీరో పావర్టీ కార్యక్రమంలో భాగంగా 2026 డిసెంబరు నాటికి నియోజకవర్గంలోని 8,904 'బంగారు కుటుంబాలను' ఆర్థికంగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# విజయవాడలో 'శాప్' వద్ద ఉద్రిక్తత.. టీచర్లు వర్సెస్ వైసీపీ..

- మొదటి పేజి తరువాయి

గోడు వెళ్లబుచ్చుకోవాలని, వినతిపత్రం సమర్పించాలని వారు భావించారు. అయితే, అదే సమయంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శాప్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న ఉపాధ్యాయులు కూడా తమకు న్యాయం చేయాలని, తమపై నిరాధార ఆరోపణలు మానుకోవాలని ప్రతి నినాదాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పోటాపోటీ నినాదాలతో ఆ ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది.

**వైసీపీపై నిప్పులు చెరిగిన సీఎం చంద్రబాబు**

వైసీపీ రోజురోజుకూ మరింత దూకుడుగా, అరాచకంగా వ్యవహరిస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. "విజయవాడలో గురువుల మీద రౌడీలు దాడులు చేస్తున్నారు. దీన్ని చూస్తూ ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండదు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన అన్నారు. విజయవాడలో సాక్షి రిపోర్టర్ ప్రమేయంతో ఒక ఉపాధ్యాయుడిపై జరిగిందని, వైసీపీ తీరు అత్యంత దారుణంగా ఉందని విమర్శించారు. సమస్యలుంటే చట్టపరంగా న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని, అంతేకానీ భౌతిక దాడులకు పాల్పడటం, ఉపాధ్యాయులపై రౌడీలను ఉసిగొల్పడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని హితవు పలికారు. గత ప్రభుత్వంలోనూ ఇదే విధంగా రౌడీయిజం, అరాచకాలతో పాలన సాగిందని, కుప్పంలో తనను సైతం అడ్డుకునే ప్రయత్నం చేశారని గుర్తుచేశారు. స్పోర్ట్స్ కోటా నియామకాలపై ప్రతిపక్షానికి దమ్ముంటే ఆధారాలతో అసెంబ్లీకి రావాలని, అక్కడ తమ వద్ద ఉన్న ఆధారాలతో వారి నోరు మూయిస్తామని సవాల్ విసిరారు. క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ పరిణామాలతో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కాయి.

## టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం..

విజయవాడలో స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లపై దాడికి వైసీపీ ముఠాలు దాడికి దిగాయంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. క్రీడాకారులుగా దేశానికి పేరు తీసుకొచ్చిన వారికి అన్యాయం చేయడం సరికాదని అన్నారు. దైవంలా భావించే టీచర్లపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు జరిగాయంటూ ఫేక్ ఆరోపణలు చేసినప్పుడే జగన్ దుర్బుద్ధి బయటపడిందని లోకేశ్ విమర్శించారు. క్రీడల్లో ప్రతిభ చూపించి టీచర్ ఉద్యోగాలు సాధించిన వారిని వైసీపీ అవమానిస్తోందని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలంటూ స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లు విజయవాడ శాప్ కార్యాలయం వద్ద అధికారులను కలిశారని లోకేశ్ తెలిపారు. ఈ సమయంలో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు టీచర్లపై దాడికి దిగారని ఆరోపించారు. రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని లోకేశ్ ఆరోపించారు. గురువులపై రాడ్లు, కర్రలతో దాడి చేయడం దారుణమని అన్నారు.

టీచర్లపై దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి వైసీపీ రావడం మానుకోవాలని సూచించారు.

## మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్

ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫకృద్దీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, గ్రామీణ చెరువులకు సరికొత్త రూపునిచ్చే బృహత్తర కార్యక్రమంలో భాగంగా రూ. 73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రజలకు అంకితం చేశారు. గ్రామాల్లోని చెరువులను కేవలం నీటి వనరులుగా కాకుండా, ప్రజలందరికీ ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పంచే సామాజిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తెలిపారు. ఫకృద్దీన్ పాలెంలోని మైసమ్మ చెరువును రాష్ట్రానికే ఒక మోడల్‌గా అభివృద్ధి చేసినట్లు వివరించారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ జిమ్, పిల్లల పార్కును ఆయన ప్రారంభించారు. చెరువు గట్టుపై కలియదిరుగుతూ, అక్కడి వృక్షాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వరుడి సహిత శివుని విగ్రహాన్ని పరిశీలించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా చెరువు గట్టును బలోపేతం చేసి, పచ్చదనంతో నింపారు. ప్రజలు వ్యాయామం చేసుకునేలా ఓపెన్ జిమ్‌తో పాటు, జాతీయ భావాన్ని పెంపొందించేలా జెండా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేశారు. చెరువు పక్కనే చిన్నారుల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన పార్కును పిల్లలతో కలిసి ప్రారంభించిన పవన్ కల్యాణ్, వారితో సరదాగా గడిపి చాక్లెట్లు పంచారు.

**రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ**

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (ర్రావీఖ్) నిధులతో రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల సుందరీకరణ పనులు

చేపట్టినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే రూ. 6 కోట్లతో 11 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, వీటికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ జిల్లా పరిధిలో అభివృద్ధి చేసిన 14 చెరువుల ఫొటో గ్యాలరీని తిలకించారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని చెరువుల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

పర్యటనలో భాగంగా ఆయన గ్రామ సచివాలయాన్ని, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బంగాళాఖాతంలో వాయుగుండం.. ఏపీలో 4 రోజులు భారీ వర్షాలు

- మొదటి పేజి తరువాయి

అల్పపీడనం మంగళవారానికి వాయుగుండంగా బలపడనుందని, దీని ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచికొడతాయని స్పష్టం చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. విపత్తుల నిర్వహణ సంస్థ అంచనాల ప్రకారం, మంగళవారం (సెప్టెంబర్ 22) నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరగనుంది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన కోస్తాంధ్ర జిల్లాల్లో మోస్తరు వర్షాలు, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడతాయని తెలిపింది. బుధవారం (సెప్టెంబర్ 23) నాటికి వర్షాల ప్రభావం మరింత పెరగనుంది. అల్లూరి, పోలవరం, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు, ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. గురు, శుక్రవారాల్లో సైతం కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు.. ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని వివరించింది. ఈ నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. అందువల్ల మత్స్యకారులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వేటకు వెళ్లరాదని స్పష్టంగా సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు, నదీ పరివాహక ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. ప్రజలు ఎప్పటికప్పుడు అధికారిక ప్రకటనలను గమనిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## అఫ్గానిస్థాన్‌పై పాక్ వైమానిక దాడులు.. 28 మంది మృతి..!

- మొదటి పేజి తరువాయి

ఈ రెండు దేశాల మధ్య జరుగుతోన్న ఘర్షణల్లో ఇప్పటికే వందల సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. తాజా వైమానిక దాడులు అఫ్గానిస్థాన్‌లోని కునార్, పక్తికా, ఖోస్త్ ప్రావిన్సులను లక్ష్యంగా చేసుకున్నాయని కాబూల్ అధికారులు వెల్లడించారు. దాడుల్లో పలు నివాసాలు ధ్వంసమయ్యాయన్నారు. పాక్ వైమానిక దాడులను తాలిబన్ ప్రధాన ప్రతినిధి జబీవుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. రోజురోజుకూ ఇస్లామాబాద్ దురాక్రమణలు పెరిగిపోతున్నాయని దుయ్యబట్టారు. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామన్నారు. ఇటీవల పాక్‌లో జరిగిన పలు ఉగ్రదాడులకు ప్రతిస్పందనగా.. అఫ్గాన్‌పై దాడులు చేపడతామని ఆ దేశ సమాచార మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే దాడులు చోటుచేసుకున్నాయి.

## స్టాలిన్ ఓటమి నన్ను షాక్‌కు గురిచేసింది

కొళత్తూరు నియోజకవర్గంలో డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ ఊహించని రీతిలో పరాజయం పాలవడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో మార్పును ఆకాంక్షించే ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని చెప్పారు. విజయ్ ప్రభుత్వ పాలనను అప్పుడే విమర్శించడం సరికాదని... కొత్త ప్రభుత్వానికి కనీసం ఏడాది సమయాన్నయినా ఇవ్వాలని అన్నారు. ఏడాది పాలన పూర్తయిన తాను స్పందిస్తానని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికే సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయిందని... వారి పతన సమయం ఆసన్నమైందని ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యానించారు. త్వరలోనే వారి విధానాల తప్పులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. భవిష్యత్తులో రానున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లు దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని, దీనికి ఏ పార్టీ మద్దతు ఇచ్చినా తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ తనకు వ్యక్తిగతంగా ఇష్టం లేదని, ఆయనకు తాను ఓటు వేయకపోయినా... తనకు కూడా ఆయనే ప్రధానమంత్రి అని చెప్పారు. అందుకే ప్రజా సమస్యలపై ఆయనను నిలదీసే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు.

## ఏపీలో జూడాలకు గుడ్ న్యూస్ చెప్పిన కూటమి ప్రభుత్వం

- మొదటి పేజి తరువాయి

పెంచిన స్టైఫండ్ 2026 జనవరి 1వ తేదీ నుంచి వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాపై ఏటా రూ.34.08 కోట్ల అదనపు భారం పడనుంది. వివరాల్లోకి వెళితే, తమ పనిభారానికి తగినట్లుగా స్టైఫండ్ పెంచాలని జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (జూడా) కొంతకాలంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారి డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని స్టైఫండ్ పెంపునకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎంబీబీఎస్, బీడీఎస్ హౌస్ సర్జన్లకు 10 శాతం స్టైఫండ్ పెంచారు. దీంతో వారి నెలవారీ స్టైఫండ్ రూ.28,497కి చేరింది. అదేవిధంగా, పీజీ డిగ్రీ, డిప్లొమా కోర్సులు చేస్తున్న వైద్య విద్యార్థులకు 5 శాతం, సూపర్ స్పెషాలిటీ కోర్సులు అభ్యసిస్తున్న వారికి 3.5 శాతం చొప్పున స్టైఫండ్‌ను పెంచారు. ఈ పెంపు నిర్ణయం ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ మెడిసిన్, సూపర్ స్పెషాలిటీ, ఎండీఎస్, డీఎన్‌బీ విద్యార్థులందరికీ వర్తిస్తుంది. జూనియర్ డాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల వైద్య విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చైనాకు భారత ఎగుమతులు జోరు.. 40 శాతం వృద్ధి!

- మొదటి పేజి తరువాయి

40 శాతం మేర పెరిగాయి. ముఖ్యంగా 'మేడ్ ఇన్ ఇండియా' ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు ఈ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయినప్పటికీ, ఇరు దేశాల మధ్య వాణిజ్య లోటు ఇప్పటికీ చైనాకు అనుకూలంగా కొనసాగుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో చైనాకు భారత ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు మూడు రెట్లు పెరిగి 3.18 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. స్మార్ట్‌ఫోన్లు, ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు, డిస్‌ప్లే మాడ్యూల్స్ వంటివి వీటిలో ప్రధానమైనవి. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-ఆగస్టు మధ్య కాలంలోనూ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 15 శాతానికి పైగా పెరిగాయి. ఇదే సమయంలో ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతులు సైతం 21 శాతం మేర వృద్ధిని నమోదు చేశాయి. అంతర్జాతీయంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సెంటర్ల కోసం అత్యాధునిక పరికరాలకు డిమాండ్ పెరగడమే ఈ వృద్ధికి ప్రధాన కారణమని పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. "ప్రపంచంలోనే అత్యంత పోటీతత్వంతో కూడిన సరఫరా వ్యవస్థలో భారత తయారీ రంగం తన విశ్వసనీయతను చాటుకుంటోంది" అని ఇండియన్ సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ఛైర్మన్ పంకజ్ మోహింద్రూ పేర్కొన్నారు.

అయితే, ఈ వృద్ధి స్వల్ప స్థాయి నుంచి ప్రారంభమవడంతో చైనాతో నెలకొన్న భారీ వాణిజ్య లోటుపై చెప్పుకోదగ్గ ప్రభావం చూపలేదు. గత ఆర్థిక సంవత్సరంలో చైనా నుంచి భారత్ దిగుమతులు 131.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ప్రస్తుతం భారత ఎగుమతులకు అమెరికానే అతిపెద్ద మార్కెట్‌గా కొనసాగుతోంది.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం మధ్యాహ్నం రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు విమానాశ్రయంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ , పార్టీ రాజమండ్రి నగర అధ్యక్షులు వై. శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తదితరులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి పిఠాపురం నియోజక. వర్గంలోని ఫకృద్దీన్‌పాలెంకు బయలుదేరి వెళ్లారు. అక్కడ సుందరీకరణ పనులు పూర్తయిన మైసమ్మ చెరువును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు.

పిఠాపురం నియోజక వర్గంలో రెండు రోజులపాటు పర్యటించ నున్న పవన్ కళ్యాణ్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.



పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# కలెక్టరేట్ లో 164వ గురజాడ జయంతి వేడుకలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 21:**గురజాడ అప్పారావు 164వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక జయంతి వేడుకలు నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లిలజిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ మహాకవి, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు సాహిత్యం ద్వారా సామాజిక చైతన్యం, సంస్కరణలకు విశేష కృషి చేశారని తెలిపారు. కన్యాశుల్కం వంటి రచనల ద్వారా సామాజిక దురాచారాలను ప్రశ్నించారని, "దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అనే సందేశంతో మానవతా విలువలు, సమాజ సంక్షేమం, బాధ్యతకు ప్రాధాన్యం చాటారని పేర్కొన్నారు. యువత గురజాడ జీవితాన్ని, రచనలను స్ఫూర్తిగా తీసుకుని విద్య, సేవాభావం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గురజాడ రచనలు సమాజంలో మార్పు, చైతన్యానికి దోహదపడ్డాయని, ఆయన ఆశయాలను నేటి తరాలు ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ మాట్లాడుతూ సమాజంలోని లోపాలను ప్రశ్నించి, మార్పు కోసం తన కలాన్ని ఆయుధంగా మలిచిన గొప్ప సంఘ సంస్కర్త గురజాడ అని తెలిపారు. "సొంత లాభం కొంత మానుకు.. పొరుగు వానికి తోడుపడవోయ్" అనే సందేశం నేటికీ ప్రాసంగికమని, సమాజ హితం, మానవతా విలువలు, పరస్పర సహకారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గురజాడ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.భాస్కర్ రెడ్డి, ఆర్డీవోలు ఆర్.శివరాముడు, కె.ఆనందరావు, డీఎస్పీ ఏ.శివప్రియ, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత




## గ్రీవెన్స్ 155 దరఖాస్తులు రెవెన్యూ క్లినిక్ కు 8 దరఖాస్తులు

### జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:** మారుమూల గ్రామాల ప్రజలు సమర్పించే సమస్యల దరఖాస్తులను స్వీకరించి, సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని, మిగిలిన సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించి సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్‌కుమార్ తెలిపారు.సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో రంపచోడవరం ఆర్డీవో కె.స్వాతితో కలిసి వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్), రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారం గ్రీవెన్స్‌కు 155 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్‌కు 8 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామంలో కోతులు పంటలను నాశనం చేస్తున్నాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని ఎల్లం లక్ష్మణరెడ్డి వినతిపత్రం సమర్పించారు. పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన కొండ మొదలు గ్రామానికి చెందిన సుమారు 60 మందికి 18 సంవత్సరాల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని వంజన్ జోగారావు, వేట్ల విజయ, వేట్ల సత్యనారాయణ కోరారు.రంపచోడవరం మండలం సుప్పరిపాలెం గ్రామానికి రోడ్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సిరిమల్లి రెడ్డి, క్రాంతికుమార్, వి.సన్యాసిరెడ్డి దరఖాస్తు అందజేశారు. అడ్డతీగల మండలం దుచ్చర్తి నుంచి డి.రామవరం సెంటర్ వరకు 8 కిలోమీటర్ల తారు రోడ్డు పనులు మధ్యలో నిలిచిపోయాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలని అక్కపల్లి కిరణ్‌కుమార్, బిత్తరి అనిల్‌కుమార్, బిత్తరి భూదేవి కోరారు.వై.రామవరం మండలం పైడిపుట్ట నుంచి నులకమిద్దె వరకు 13 కిలోమీటర్ల బీటీ రోడ్డు, కల్వర్టులు, వంతెనలు ఏర్పాటు చేయాలని, యార్లగడ్డ బాలికల ఆశ్రమ పాఠశాలలో డ్రైనేజీ సౌకర్యం కల్పించడంతో పాటు వంట షెడ్‌కు మరమ్మతులు చేయాలని ఎంపీటీసీ వీరమల్ల సుబ్బలక్ష్మి, కరణం కనకరాజు, పల్లాల పార్వతి, పల్లాల బాలు రెడ్డితో పాటు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ రుక్మాంగదయ, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ దాసరి రత్నాకరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి జి.శ్రీరామ్‌మూర్తి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దేవదానం, డ్వామా పీడీ రాంప్రసాద్, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, జిల్లా మలేరియా అధికారి భాస్కరరావు, వివిధ శాఖల అధికారులు, తహసిల్దారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగలలో సౌర విద్యుత్తు వినియోగము పై సేవా సేతు శిబిరం ఏర్పాటు...




**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 21;**ప్రజలకు సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం కోసం అడ్డతీగల సబ్ స్టేషన్ లో బుధవారం సేవా సేతు శిబిరాన్ని నిర్వహించ నున్నట్లు అడ్డతీగల ఏఈ సుదర్శన్ తెలిపారు. ఈ శిబిరంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా, అడ్డతీగల విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో ఈనెల23 వ తేదీ బుధవారం సేవా సేతు ప్రత్యేక శిబిరం నిర్వహించడం జరుగుతుందని సుదర్శన్ తెలిపారు. ఈ శిబిరంలో గృహ వినియోగదారులకు రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు విధానం మరియు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై పూర్తి వివరాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులైన వినియోగదారులకు సోలార్ నమోదు సౌకర్యం కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో అధికారులు మరియు వెండర్లు (కాంట్రాక్టర్ లు ) పాల్గొంటారు అన్నారు.సోలార్ వినియోగం మరియు ప్రయోజనాలు గురించి వివరించడం జరుగుతుంది కాబట్టి, ఆసక్తి ఉన్న వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవలసిందిగా రంపచోడవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అచ్యుతాచారి తెలిపారు.

# ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్‌కు 11,588 దరఖాస్తులు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**పోలవరం జిల్లాలో ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పథకం కింద మొత్తం 11,588 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోంది.ఇప్పటివరకు అందిన దరఖాస్తుల్లో 1,363 దరఖాస్తులు ఆమోదం పొందగా, 230 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. మరో 9,997 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.మండలాల వారీగా పరిశీలిస్తే అడ్డతీగలలో 1,279, చింతూరులో 1,037, దేవీపట్నంలో 903, గంగవరం ఏజెన్సీలో 1,012, కూనవరంలో 650, మారేడుమిల్లిలో 762, నెల్లిపాకలో 993, రాజవొమ్మంగిలో 1,272, రంపచోడవరంలో 1,416, వీఆర్‌పురంలో 1,261, వై.రామవరంలో 575 దరఖాస్తులు అందాయి.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి, అర్హత కలిగిన లబ్ధిదారులకు నిబంధనల మేరకు పెన్షన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రయోజనం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు.

ఈ పరిశీలన ప్రక్రియలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, మత్స్య అభివృద్ధి అధికారి, మత్స్యశాఖ సహకార అభివృద్ధి అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లు, సంక్షేమ--విద్యా సహాయకులు, చేనేత అభివృద్ధి అధికారులు తదితరులు భాగస్వాములవుతున్నారు.



# రూరల్ లో అభివృద్ధి పనులకు మంత్రులు నిమ్మల, దుర్గేష్ శ్రీకారం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**రూరల్ నియోజక వర్గంలో రూరల్ , కడియం మండలా ల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు నిమ్మల, దుర్గేష్ శ్రీకారం చుట్టారు. రూరల్ మండలం లో పిడింగొయ్యి పంచాయతీ బుచ్చయ్య నగర్‌లో సాస్కి నిధులు రూ.1.30 కోట్లతో నిర్మించనున్నరహదారులకు, పొట్టిలంకలో రూ.4.88 కోట్లతో నిర్మించనున్న డబుల్ లేన్ వంతెనకు శంకుస్థాపనలు చేశారు. కడియం మండలం పొట్టిలంక గ్రామంలో సోమవారం నిర్వహించిన సభలో రాష్ట్ర జలవనరుల శాఖ, తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి లు పాల్గొన్నారు. పొట్టిలంకలో నూతనంగా నిర్మించిన వెల్నెస్ కేంద్రాన్ని ప్రారంభించారు. కడియపు లంకలో రూ.7.87 కోట్లతో మాధవ రాయుడుపాలెంలో రూ.7.87 కోట్ల సాస్కి నిధులతో నిర్మించనున్న రహదారులకు శంకుస్థాప నలు చేశారు. ఈ సందర్భంగా తూర్పుగోదా వరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానా యుడు మాట్లాడుతూ పొట్టిలంక వంతెన నిర్మాణం పరిసర గ్రామాల ప్రజల చిరకాల అవసరమని తెలిపారు. వంతెన నిర్మాణానికి నిధులు మంజూరులో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కృషిని అభినందించారు. వంతెన పూర్తయితే మడికి, పొట్టిలంక, కడియపులంక, బడుగువానిలంక తదితర గ్రామాలకు రవాణా సౌకర్యం, వ్యవసాయ ఉత్పత్తులను తరలిం చేందుకు రైతులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పొట్టిలంక వంతెన కోసం ప్రజలు 16 ఏళ్లుగా ఎదురుచూస్తు న్నారని ఆ కల సాకారం అవుతోందన్నారు. పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి వేగంగా ముందుకు సాగుతు న్నాయని తెలిపారు. వంతెన నిర్మాణ దశకు తీసుకురావడంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవ అభినందనీయమన్నారు. సభాధ్య క్షులు రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పొట్టిలంక వద్ద నిర్మించనున్న డబుల్ లేన్ వంతెనను గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. ఈ వంతెనతో నాలుగు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యంతో పాటు వ్యవసాయ రంగానికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. వేమగిరి వంతెన నుంచి పొట్టిలంక వరకు జాతీయ రహదారి పక్కన సర్వీసు రహదారి ఏర్పాటు అవసరం ఉందన్నారు. . కడియం మండలంలో డ్రెయిన్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమాల్లో కడియం మండల పరిషత్ అధ్యక్షులు వెలుగుబంటి సత్యప్రసాద్, ఉపాధ్యక్షులు పంతం గణపతి, కె. విశాలాక్షి గోవింద్, స్థానిక నాయకులు మజ్జేటి ప్రసాద్, వెలుగుబంటి నాని, రాంబాబు, తహసీల్దార్ ఎం. శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్, కూటమి నాయకులు, ప్రజాప్రతి నిధులు, శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి అన్నదానాలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ అండ

## 625 కేజీల బియ్యం పంపిణీ. సేవా కార్యక్రమానికి స్థానికుల ప్రశంసలు




**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 21:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చింతూరు ఏజెన్సీలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ట్రస్ట్ చైర్మన్, ఆయుర్వేద వైద్యులు మొహమ్మద్ జమాల్ ఖాన్, సెక్రటరీ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో అన్నదాన నిర్వాహకులకు బియ్యాన్ని అందజేశారు. చింతూరు ఎస్టీ కాలనీలో 125 కేజీలు, ఉలుమూరులో 50, చట్టిలో 75, తిమ్మిరిగూడెంలో 50, ఏజీ కోడేరులో 50, కుయుగూరులో 50, చింతూరు మెడికల్ కాలనీలో 50, చింతూరు బీసీ కాలనీలో 75, లక్ష్మీపురంలో 50, వేగితోటలో 50 కేజీల చొప్పున మొత్తం 625 కేజీల బియ్యాన్ని అన్నదాన కార్యక్రమాల కోసం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ పండుగ రోజున భక్తులకు అన్నదానం చేయాలనే నిర్వాహకుల మంచి సంకల్పానికి తమవంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఆకలితో ఉన్నవారి కడుపు నింపడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. పండుగల సందర్భంగా ప్రజలకు అవసరమైన సమయంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మానవత్వాన్ని చాటుతున్న జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అబ్రారులక్, సత్యందర్, పవన్ పసుపులేటి, సల్మాన్ రాజు, ఒబిలీనేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పీజీఆర్ఎస్ లో 45 వినతులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**ప్రజల నుంచే అందే ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. వాటిని సంబంధిత విభాగాధిపతులకు పంపించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతాయు తంగా వ్యవహరించాలని సూచించారు. పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీరు, వీధి దీపాల వంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం వార్డు సచివాలయ ఉద్యోగులకు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి.. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై పలు సూచనలు చేశారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 45 అర్జీలు రాగా వీటిలో ఇంజనీరింగ్ కి 11, రెవెన్యూకి 9, టౌన్ ప్లానింగ్ కి 9, పబ్లిక్ హెల్త్ కి 4, హౌసింగ్ కు 3, వార్డు సచివాలయాలకు 7, పంచాయతీ రాజ్ కు రెండు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ శైలజవల్లి, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జి.వి.ఎస్. ఎన్.మూర్తి, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజర్ అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## రైతులు, గ్రామీణ యువత, మహిళలకు శాస్త్రీయ పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్, సెప్టెంబర్ 21:**కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం ఆధ్వర్యంలో రైతులు, గ్రామీణ యువత మరియు మహిళల కోసం నిర్వహిస్తున్న మూడు రోజుల"శాస్త్రీయ పుట్టగొడుగుల పెంపకం" శిక్షణ కార్యక్రమం రెండవ రోజు విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా ఉద్యాన కళాశాల, వెంకటరామన్నగూడెం ప్రొఫెసర్ డా. టి. నాగలక్ష్మి పుట్టగొడుగుల సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, సాగుకు అనుకూలమైన పరిస్థితులు, వివిధ రకాల పుట్టగొడుగుల ఉత్పత్తి విధానాలపై శిక్షణార్థులకు తరగతులు నిర్వహించారు. హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్, వెంకటరామన్నగూడెంకు చెందిన ప్లాంట్ పాథాలజీ శాస్త్రవేత్త శ్రీమతి జె. దివ్య మాట్లాడుతూ పుట్ట గొడుగులలో వచ్చే వివిధ వ్యాధులు, వాటి గుర్తింపు, నివారణ మరియు సమగ్ర నిర్వహణ చర్యలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్, వెంకటరామన్నగూడెంకు చెందిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ (ప్లాంట్ పాథాలజీ) డా. శేష కిరణ్ తీర ప్రాంతంలో పుట్టగొడుగులకు ఉన్న మార్కెటింగ్ అవకాశాలు, వినియోగదారుల డిమాండ్, స్థానిక మార్కెట్లలో విక్రయ అవకాశాలు మరియు పుట్టగొడుగుల ఉత్పత్తిని మార్కెట్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన విధానాలపై శిక్షణార్థులకు వివరించారు. పుట్టగొడుగుల సాగును లాభదాయకమైన ఉపాధి అవకాశంగా మలచుకోవడానికి మార్కెటింగ్ ప్రణాళిక కూడా ఎంతో ముఖ్యమని ఆయన సూచించారు. విస్తరణ సంచాలకులు, డా. వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్సిటీ డా. సీఎహ్. రూత్ పుట్టగొడుగుల ఉత్పత్తి ద్వారా రైతులు, గ్రామీణ యువత మరియు మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా పుట్టగొడుగుల ఉత్పత్తికి సంబంధించిన తన అనుభవాలను కూడా శిక్షణార్థులతో పంచుకున్నారు. రోజు ముగింపులో శిక్షణార్థులకు ప్రత్యక్ష ప్రాయోగిక శిక్షణ నిర్వహించారు. నిపుణుల పర్యవేక్షణలో పుట్టగొడుగుల ఉత్పత్తికి సంబంధించిన వివిధ ప్రక్రియలను శిక్షణార్థులు స్వయంగా నిర్వహించి, శాస్త్రీయ పద్ధతులపై ఆచరణాత్మక అవగాహన పొందారు.

## స్వర్ణ గ్రామాల్లో ప్రతిరోజూ ప్రజా సమస్యల పరిష్కారానికి.. పిజిఆర్ఎస్.




**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 21;** మండల ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు స్వర్ణ గ్రామం కార్యాలయాల్లో ప్రతిరోజూ పి జి ఆర్ ఎస్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏవీవీ కుమార్ తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత స్వర్ణ గ్రామం కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఆర్థికపరమైన అంశాలను మినహాయించి, ప్రజలకు సంబంధించిన ఇతర సమస్యలను స్వర్ణ గ్రామం స్థాయిలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, పరిష్కరించేందుకు ప్రతిరోజూ సిబ్బంది కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలను ఎంపీడీవో ఏవీవీ కుమార్ కోరారు.

## ప్రపంచం శాంతి దినోత్సవం-డైమండ్స్ వనిత లయన్స్ క్లబ్స్ శాంతి ప్రతిజ్ఞ...





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 21.**విద్యార్థులు లో శాంతి సహనం అహింస పరోపకారం ... లపై చిన్న తనం నుండి అవగాహన కల్పించాలని శాంతి సహనమే మన ప్రధాన ఆయుధాలని 316జి. జిల్లా లయన్స్ రీజియన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అన్నారు. ప్రపంచం శాంతి దినోత్సవ సందర్బంగా తాడేపల్లిగూడెం డైమండ్స్ వనిత లయన్స్ క్లబ్ చే వివిధ పాఠశాల లలో శాంతి దినోత్సవ నిర్వహించారు స్థానిక బాలికొన్నత పాఠశాల కడియద్ద హైస్కులు వీరం పాలెం.జిల్లా పరిషత్ హైస్కులు మొద్దుగుంట స్కూల్ లో విద్యార్థుల తో శాంతి ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచం శాంతిని కాంక్షిస్తూ నేను శాంతి గా ఉంటానని అందరి శాంతి ని కోరుకుంటానని అందరి శాంతి కి సహకరిస్తా అని ఎవరి శాంతి కి భంగం కల్పించనని ప్రతిజ్ఞ చేయించారుప్రపంచంలో శాంతి నెల కొలిపెందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత ను నిర్వహించడం మన బాధ్యత అని ఈ కార్యక్రమం లో లయన్స్ సభ్యులు ఎన్. ఇంద్ర వాణి కొత్త సుభద్ర బడుగు చంద్రశేఖర్. కొత్త ఉమమహేశ్వరీ. లక్మి లలిత.వనిత లయన్స్ క్లబ్ సభ్యులు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛతకు పెద్దపీట వేయాలి- అందరూ ఆహ్వానితులే భాగస్వామి కావాలి.






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 21.**తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో అందించిన గ్రీన్ వెహికల్స్ (ఎలక్ట్రికల్ ఆటోలు)ను తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ఓ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ బీజేపీ నాయకులు తాతాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చెత్త నిర్వహణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, తడి చెత్త--పొడి చెత్తను వేర్వేరుగా అందించి పరిశుభ్రతకు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## పెరిగిన ధరలపై వైసీపీ నిరసన ప్రదర్శన

* కూటమి ప్రభుత్వంపై మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆగ్రహం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**పెరిగిన నిత్యావసరాల ధరలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ధరలను నియంత్రించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమని మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను నిరసిస్తూ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో వైసిపి కేడర్ స్తానిక కోటగుమ్మం వద్ద నిరసన తెలియచేసారు. కూరగాయలు, ఉల్లిపాయల దండలను మెడలో వేసుకుని, గ్యాస్ సిలిండర్లను భుజంపై మోస్తూ మెయిన్ రోడ్ మీదుగా ప్రదర్శన నిర్వహించారు. పెరిగిన ధరల ఫ్లెక్సీలను ప్రదర్శించారు. వైసిపి మాజీ కార్పొరేటర్లు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం డౌన్.. డౌన్.. పెరిగిన ధరలు తగ్గించాలంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ నిత్యావసరాల ధరలతో పాటు విద్యుత్ చార్జీలను పెంచేసారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాన్యుల తరపున వైసిపి నిత్యావసరాల ధరలు తగ్గించే వరకు పోరాటం చేస్తుందని స్పష్టం చేసారు. త్వరలో జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలను వదిలేసి ఇవిఎం ఎమ్మెల్యే కు సేవలు చేయాల్సి ఉంటుందన్నారు. ఇవిఎం ఎమ్మెల్యే ప్రజల తరపున పెరిగిన ధరలపై పోరాటం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మేడపాటి షర్మిళారెడ్డి, వాసంశెట్టి గంగాధరరావు, గుర్రం గౌతమ్, మాజీ కార్పొరేటర్లు, వైసిపి విభాగాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అల్జీమర్స్ తగ్గించేందుకు ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలి

* ప్రభుత్వ వైద్య కళాశాలలో అల్జీమర్స్ వ్యాధిపై అవగాహన సదస్సు



**రాజమహేంద్రవరం పెన్ పవర్, సెప్టెంబర్ 21:**ప్రపంచ అల్జీమర్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాలలో అల్జీమర్స్ వ్యాధిపై కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు మాట్లాడు తూ, వయస్సు పెరగడం వల్ల కొంత మతిమరుపు సహజమని, రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసే స్థాయిలో జ్ఞాపకశక్తి, ఆలోచన, నిర్ణయ సామర్థ్యం తగ్గడం సాధారణ వృద్ధాప్యం కాదని తెలిపారు. అల్జీమర్స్‌తో సహా డిమెన్షియా ప్రమాదాన్ని తగ్గించేందుకు చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం, శారీరక వ్యాయామం, పుస్తక పఠనం, పజిల్స్ చేయడం, తగిన నిద్ర, మానసిక ఒత్తిడిని సమర్థంగా నిర్వహించడం మెదడు ఆరోగ్యానికి ఉపయోగకరమని తెలిపారు. న్యూరో ఫిజిషియన్ డా. నీలిమ మాట్లాడుతూ, అల్జీమర్స్ వ్యాధి కారణాలు, డిమెన్షియాలోని రకాలు, లక్షణాలు, వైద్య పరీక్షలు, వ్యాధిగ్రస్తులకు కుటుంబ సభ్యుల సహకారం తదితర అంశాలను వివరించారు. సైకియాట్రీ విభాగం డా. అన్నపూర్ణ మాట్లాడుతూ, మానసిక ఆరోగ్యాన్ని చిన్న వయస్సు నుంచే కాపాడుకోవాలని,సామాజిక అనుబంధాలు, అవసర మైన కౌన్సెలింగ్ పొందడం ముఖ్యమని తెలిపారు. న్యూరోసర్జన్ డా. కె.వి.వి. సత్యనారాయణ, మాట్లాడుతూ, అల్జీమర్స్ వ్యాధికి ప్రస్తుతం పూర్తిస్థాయి నివారణ చికిత్స లేదని, ప్రమాద కారకాలను తగ్గించడం, లక్షణాలను నియంత్రించడం, జీవన నాణ్యతను మెరుగు పరచడం సాధ్యమని తెలిపారు. సైకియాట్ర డా. రామారెడ్డి మాట్లాడుతూ, అల్జీమర్స్‌నువ్యక్తి--కుటుంబం--సమాజంపై ప్రభావం చూపే ప్రజారోగ్య సమస్యగా చూడాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. కె.వి. శివప్రసాద్ మాట్లాడుతూ, భారతీయ కుటుంబ వ్యవస్థ లో వృద్ధులకు కుటుంబ సభ్యుల , ప్రేమ, భద్రత, నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఇది అల్జీమర్స్ వ్యాధి గ్రస్థులకు మంచి అంశమన్నారు. కమ్యూనిటీ మెడిసిన్ డా. వి.వి. దుర్గాప్రసాద్, మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మెదడు ఆరోగ్యాన్ని కాపాడే జీవనశైలిని పాటిస్తూ, ఈ వ్యాధి ప్రమాదాన్ని తగ్గించే చర్యల్లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జాతీయ ఆరోగ్య కార్యక్ర మాల అమలు సమన్వయా ధికారి డా. బి. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ, అల్జీమర్స్‌తో సహా డిమెన్షియా వ్యక్తులు, కుటుంబాలు, ఆరోగ్య వ్యవస్థలపై ప్రభావం చూపుతున్న సమస్య అని, ప్రజల్లో అవగాహన పెంచడం బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అల్జీమర్స్ వ్యాధి ప్రమాదాన్ని తగ్గించే కృషి చేస్తామని డా. అన్నపూర్ణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డా. ఎ. రమేష్ బాబు, ఫోరెన్సిక్ మెడిసిన్; డా. మోహన్ చంద్రన్, పీడియాట్రిక్స్; డా. జ్యోతిలత, బయోకెమిస్ట్రీ విభాగం, విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పారామెడికల్ కళాశాల విద్యార్థులు, ప్రియదర్శిని నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో పెద్ద చేపలు కూడా జైలుకు వెళ్లొచ్చు

మీడియా సమావేశంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జోస్యం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**గత ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం జరిగినట్లు రుజువు అయ్యిందని, రానున్న రోజుల్లో పెద్ద చేపలు కూడా జైలుకు వెళ్లే పరిస్థితి ఉంటుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జోస్యం చెప్పారు. బిజెపి పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బిజెపి పార్టీ కార్యాలయంలోసోమవారం ఆయన మీడియా సమావేశంలోమాట్లాడుతూ, ప్రతిపక్ష నేతకు క్లీన్ చిట్ వారి పత్రిక మాత్రమే ఇస్తుందని, తిరుమలలో కల్తీ నెయ్యి పై ఇప్పటిదాకా వైసీపీ సమాధానం చెప్పడం లేదనివిమర్శించారు.నాణ్యత లేని నెయ్యి కానీ నెయ్యిని వాడినట్లుగా సిట్ చాలా స్పష్టంగా చెప్పింద న్నారు. లడ్డు పవిత్రత కోసం భారతీయ జనతా పార్టీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. దుష్ట ప్రతిపక్షాన్ని ప్రజల సమక్షంలోనే ఎండగట్టాలని శ్రేణులకు పిలుపు ఇచ్చారు. 2024లో ప్రజలు ఇచ్చిన తీర్పును మళ్ళీ 2029 లోను పునరావృతం చేస్తామన్నారు. తమ పార్టీ పరంగా నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికలలో కూటమి సమన్వయంతో , పార్లమెంటు స్థాయిలో చర్చలు జరుగుతున్నా యని మాధవ్ తెలిపారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి పంచాయతీ లోనూ ప్రతి మున్సిపాలిటీ లోనూ బిజెపి పోటీ చేస్తుంద న్నారు. నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రభుత్వ పథకాలను వీధి నాటకాల ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తామన్నారు.

**డబుల్ ఇంజన్ సర్కార్ త్రిబుల్ ఇంజిన్ గ్రోత్ సాధించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.**

రానున్న ఎన్నికలలో పార్టీ కార్యకర్తలకు సీట్లు ఇచ్చి వారిని ప్రజా ప్రజా ప్రతినిధులుగా చేస్తామ న్నారు. కూటమి పాలనలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహిస్తా మన్నారు. గడచిన ప్రభుత్వంలో నామినేషన్ పత్రాలు చించివేసిన పరిస్థితులు, ఇళ్లకి వెళ్లి దాడులు, దౌర్జన్యాలు చేసిన పరిస్థితులు చూసా మన్నారు.ఈసారి అటు వంటి అరాచకాలు జరగని వ్వమన్నారు. యూపీఐ పేమెంట్ లో కేంద్రం ప్రతియేటా వేలకోట్లు ఖర్చు పెట్టిందన్నారు. అన్ని దేశాలు బ్రిక్స్ సదస్సులను, జరిగిన తీరును ఆహ్వానిం చాయని దేశంలోని కాంగ్రెస్ కు కనిపించలేదన్నారు.

**మోడి సాధించిన 7.8 జీడీపీని చూసి కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని**

ఫలితాలను చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక పోతుంద న్నారు. బిజెపి దేశ అభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తుందన్నారు. సూపర్ ఎల్ ని నో కారణంగా ఉల్లిపాయ దిగుబడి బాగా తగ్గిందని, ఉల్లిపాయల ధరలుపెరిగాయన్నారు .సూపర్ ఎల్ ని నో అన్ని వ్యవస్థలకు సవాల్ విసురు తోందన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, అడబాల రామకృష్ణ, బొమ్మలదత్తు , నీరుకొండ వీరన్న చౌదరి, కె హరిక, మద్దిపాటి రజిని తదితరులు పాల్గొన్నారు

## బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 21:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ల పవన్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ , పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి , అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు బీజేవైఎం , బీజేపీ నాయకులు, కార్యకర్తలు యువత పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి సహాయం అందించడంతో పాటు, యువతలో సామాజిక సేవా భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్మలు దత్తు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హారిక , కూరగంటి సతీష్ ,బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేతిరెడ్డి ఆదిత్య, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడికొండల సింధు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు కండవల్లి సాయి చర్ల సీతారాముడు , వీర వీరాంజనేయులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 35వ వార్డులో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 21.**తాడేపల్లిగూడెం పట్టణంలోని 35వ వార్డు, ఎన్.ఎస్. రాజు టౌన్షిప్‌లో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ఢ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం అందించేందుకు చేపడుతున్న ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి అని ఎమ్మెల్యే అన్నారు.

## పట్టణం గణేష్ నగర్ వద్ద నిర్మిస్తున్న లేబర్ అడ్డా ను పరిశీలించిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ బాబ్జి







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 21.** తాడేపల్లిగూడెం పట్టణం వద్ద నిర్మిస్తున్న లేబర్ అడ్డా ను పరిశీలించనున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే, తాడేపల్లిగూడెంలో ఎక్కువ మంది కార్మికులు ఉండటంతో ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాపీ, వడ్రంగి, ప్లంబర్, ఎలక్ట్రికల్ కార్మికులంతా ఒక్క చోటకు చేరుకునే ప్రాంతమే లేబర్ అడ్డా అని పేర్కొన్నారు. లేబర్ అడ్డా ముఖ్యోద్దేశాన్ని లేబర్ కమిషనర్, ఇతర అధికారులు రూపొందించడం జరిగిందన్నారు. తమిళనాడులో ముందుగా 50 లేబర్ అడ్డాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా లేబర్ అడ్డా నమూనాకు సీఎం చంద్రబాబు నాయుడు రూపకల్పన చేశారన్నారు. మరో 200 లేబర్ అడ్డాలు రాష్ట్రంలో ఏర్పాటుకు అవకాశం కల్పించారన్నారు. లేబర్ అడ్డాలలో ఒక కంప్యూటర్ ఆపరేటర్, కోఆర్డినేటర్, ముగ్గురు వాచ్ మెన్ , వ్యాను, డ్రైవర్, స్వీపర్ ఉంటారన్నారు. లేబర్ అడ్డాకు సంబంధించి ప్రత్యేకమైన యాప్ రూపొందించినట్లు తెలిపారు. ప్రజలు తమ అవసరాలకు యాప్ ద్వారా కార్మికులను వినియోగించుకోవచ్చన్నారు. లేబర్ అడ్డా ప్రారంభానికి ముందుగానే విధివిధానాలు త్వరలో తెలియజేస్తామన్నారు. సీఎం సమక్షంలో జరిగే సమీక్ష సమావేశంలో విషయాలను వెల్లడిస్తారన్నారు. రాజమహేంద్రవరం, మంగళగిరిలో లేబర్ అడ్డాలు సిద్ధమయ్యాయని బాబ్జి వివరించారు. ప్రధానంగా లేబర్ అడ్డాలలో రిజిస్ట్రేషన్, సంక్షేమ పథకాలు, కార్మికుల గుర్తింపు కార్డు నవీకరణ, నైపుణ్య శిక్షణ వంటి కార్యకలాపాలు నిర్వహిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడును స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన రాష్ట్రాల్లో లేబర్ అడ్డాలు ఏర్పాటుకు సుముఖంగా ఉన్నారన్నారు. ఇక్కడ మంచి స్థలం సమకూర్చిన తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, గొర్రెల శ్రీధర్, ఆకాశపు స్వామి, సబ్బివిసు కృష్ణమోహన్, పద్మనాభుని మురళి, పాతూరి రాంప్రసాద్ చౌదరి, కళ్యాణం రామచంద్రరావు, దాట్ల జగన్నాథరాజు, ముప్పిడి రమేష్, సిలి వెంకటాచలం, అంబటి వాసు, మొండెం లీల, అడపా బుజ్జి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే, తాడేపల్లిగూడెంలో ఎక్కువ మంది కార్మికులు ఉండటంతో ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాపీ, వడ్రంగి, ప్లంబర్, ఎలక్ట్రికల్ కార్మికులంతా ఒక్క చోటకు చేరుకునే ప్రాంతమే లేబర్ అడ్డా అని పేర్కొన్నారు. లేబర్ అడ్డా ముఖ్యోద్దేశాన్ని లేబర్ కమిషనర్, ఇతర అధికారులు రూపొందించడం జరిగిందన్నారు. తమిళనాడులో ముందుగా 50 లేబర్ అడ్డాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా లేబర్ అడ్డా నమూనాకు సీఎం చంద్రబాబు నాయుడు రూపకల్పన చేశారన్నారు. మరో 200 లేబర్ అడ్డాలు రాష్ట్రంలో ఏర్పాటుకు అవకాశం కల్పించారన్నారు. లేబర్ అడ్డాలలో ఒక కంప్యూటర్ ఆపరేటర్, కోఆర్డినేటర్, ముగ్గురు వాచ్ మెన్ , వ్యాను, డ్రైవర్, స్వీపర్ ఉంటారన్నారు. లేబర్ అడ్డాకు సంబంధించి ప్రత్యేకమైన యాప్ రూపొందించినట్లు తెలిపారు. ప్రజలు తమ అవసరాలకు యాప్ ద్వారా కార్మికులను వినియోగించుకోవచ్చన్నారు. లేబర్ అడ్డా ప్రారంభానికి ముందుగానే విధివిధానాలు త్వరలో తెలియజేస్తామన్నారు. సీఎం సమక్షంలో జరిగే సమీక్ష సమావేశంలో విషయాలను వెల్లడిస్తారన్నారు. రాజమహేంద్రవరం, మంగళగిరిలో లేబర్ అడ్డాలు సిద్ధమయ్యాయని బాబ్జి వివరించారు. ప్రధానంగా లేబర్ అడ్డాలలో రిజిస్ట్రేషన్, సంక్షేమ పథకాలు, కార్మికుల గుర్తింపు కార్డు నవీకరణ, నైపుణ్య శిక్షణ వంటి కార్యకలాపాలు నిర్వహిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడును స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన రాష్ట్రాల్లో లేబర్ అడ్డాలు ఏర్పాటుకు సుముఖంగా ఉన్నారన్నారు. ఇక్కడ మంచి స్థలం సమకూర్చిన తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, గొర్రెల శ్రీధర్, ఆకాశపు స్వామి, సబ్బివిసు కృష్ణమోహన్, పద్మనాభుని మురళి, పాతూరి రాంప్రసాద్ చౌదరి, కళ్యాణం రామచంద్రరావు, దాట్ల జగన్నాథరాజు, ముప్పిడి రమేష్, సిలి వెంకటాచలం, అంబటి వాసు, మొండెం లీల, అడపా బుజ్జి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం నుండి నిర్వహించిన P4 జూమ్ సమావేశం.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 21:**తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయం నుండి నిర్వహించిన ౹౨4 జూమ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ఢ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు, కాలువల ప్రక్షాళన, పారిశుధ్య నిర్వహణ, చేపట్టాల్సిన పనులు మరియు ప్రజా అవసరాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గారితో చర్చించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేలా అవసరమైన చర్యలపై సమీక్షించారు.

## వైన్ షాప్ వద్దు అంటూ మహిళలు ఆందోళన





**వై రామవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 21 :** మండలంలోని చవిటి దిబ్బలు గ్రామంలో వైన్ షాప్ వద్దంటూ సోమవారం నిర్వహించిన గ్రామసభలో మహిళలు ఆందోళన చేపట్టారు.

ప్రస్తుతం చవిటి దిబ్బలలో ఉన్న బ్రాందీ షాపు రెవెన్యూవల్ చేయుటకు ఎక్సైజ్ సిబ్బంది, అధికారులు సమక్షంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామంలో పీసా ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో బ్రాందీ షాపు వల్ల యువత పెడదోవ పట్టుచున్నారని, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, కూలీ చేసిన డబ్బులు సాయంత్రం అయితే మద్యంకు బానిసై పోతున్నారని తెలిపారు. రోడ్ల పక్క ఉన్న తూములపైన , జీడి మామిడి తోటల్లో, చాప రాళ్లలో, మద్యం సేవించి బాటిల్లను పగలగొట్టి పంట చేనులలో పడేస్తున్నారని దీనివల్ల వ్యవసాయదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, క్షత గాత్రులం కూడా అవుతున్నామని మహిళలు ఆరోపించారు. బ్రాందీ షాపు తో పాటు గ్రామములో ఉన్న అక్రమ మద్యం( నాటు సారా ) వ్యాపారాలను కూడా నిరోధించవలసిన ఆవశ్యకత ఉందని, దీనికి తామందరము సహకరిస్తామని అధికారులకు మహిళలు సూచించారు. గ్రామసభలో బ్రాందీ షాప్ వద్దంటూ తీర్మానం చేయడం జరిగిందని దీనిని పై అధికారులు పంపిస్తున్నామని అన్నారు. ఈ గ్రామ సభలో ఎంపీడీవో కే.బాపన్న దొర, పిడిఓ రాహుల్ ,ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది, స్వర్ణ గ్రామ సిబ్బంది, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ విజేతలో గురజాడ జయంతి



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**తెలుగు భాషతో సాంఘిక దూరాచాలపై ఎలుగెత్తి సమాజానికి దిశ నిర్దేశం చేసిన గొప్ప కవి గురజాడ అని శ్రీ విజేత హై స్కూల్ డైరెక్టర్ డా జె వి ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారం శ్రీ విజేత హై స్కూల్ లో గురజాడ వెంకట అప్పారావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు గురజాడ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణ, విజయ్, సలోమి, తేజస్వి, గంగారత్నం, సాయి లత, రాజేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

## గురజాడ అప్పారావుకి నివాళులర్పించిన ఎస్పీ నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 21:**అభ్యుదయ కవితా పితామహుడు, వాడుక భాషా ఉద్యమ భాగస్వామి, కవి శేఖర, ప్రముఖ రచయిత గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... "దేశమంటే మట్టికాదోయ్... దేశమంటే మనుషులోయ్" అనే సందేశంతో మానవతా విలువలను చాటిచెప్పిన గురజాడ తెలుగు సాహిత్యానికి, సామాజిక సంస్కరణలకు విశిష్ట సేవలందించారని అన్నారు. ఆయన ఆలోచనలు, రచనలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గురజాడ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్, డీఎస్పీ(ఎస్‌బీ) బి.రామకృష్ణ, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ డి.శ్రీహరి రాజు, ట్రాఫిక్ డిఎస్పి వై.శ్రీకాంత్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని నారు.

# నగరంలో మేయర్ అభ్యర్థుల మేళా హాస్యాస్పదం



**రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఎద్దేవా**


**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**కూటమిలో సఖ్యత లోపం, అధిష్టానం పై నమ్మకం లేక రాజమండ్రి అంగడి లో కారుచౌకగా మేయర్ అభ్యర్థుల మేళా జరుగు తుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఎద్దేవా చేసారు. అర్పిసి ప్రధాన కార్యాలయంలో జరిగిన సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ, అధికార కూటమి నుండే మేయర్ అభ్యర్థుల సంఖ్య పోటా పోటిలు జరుగుతు న్నాయన్నారు. ఒక మేయర్ గా పోటి చేయటానికి అర్హత, వ్యక్తిత్వం, ప్రజా పోరాటాల చరిత్ర అవసరం అని గమనించకుండానే నేను మేయర్ అంటే నేనని ప్రకటించుకోవటం సంతల్లో బర్రె దూడల బేరగాళ్ళ మాదిరి మేయర్ అభ్యర్థుల పోటి ప్రకటనలు జరుగుతు న్నాయని విమర్శించారు. ఇప్పటి వరకు మేయర్ అభ్యర్థులుగా ప్రకటించు కున్న వారిలో పోటి చేయటానికి ఉన్న అర్హతల పై ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. మేయర్ అభ్యర్థుల ప్రకటనలు చూస్తుంటే ద్విచక్ర వాహన మేళాలు నిర్వహించేవారు సైతం సిగ్గు పడుతున్నారన్నారు. రాజకీయ విజ్ఞత లేని, సామాజిక విలువలు తెలియని వారికి ప్రాధాన్యత నిస్తు పేమెంట్ వార్తలతో మీడియా విలువలను కాలరాస్తున్నారని ధ్వజ మెత్తారు. నగర పాలక సంస్థకు ఎన్నికలు జరుగుతాయా ? జరగనిస్తారా ? విలీన 10 పంచాయితీలకు ఏ మేలు కోసం న్యాయస్థానంలో కేసులతో కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. పంచాయితీ స్థాయి ఆస్తి పన్నులు కార్పొరేషన్ స్థాయిలో వసూలు జరుగుతాయనే భావనతో కోర్టు కేసులు దాఖలు చేసిన నాయకులు ఆ 10 పంచాయితీల్లో అమలవుతున్న పన్నుల తీరుకు, కార్పొరేషన్ పన్నుల తీరుకు తేడా లేదన్న సంగతి గమనించా లన్నారు. నేతల స్వార్ధ రాజకీయలతో 10 గ్రామాల ప్రజలు, నగర ప్రజలు నష్ట పోతున్నరనే నిజాన్ని గ్రహించకుండా పాలక నేతలు కుట్ర చేస్తున్నారని ఆయన విమర్శించారు. మేయర్ అభ్యర్థిగా కూటమి పార్టి నుండి ఒక నేత పేరు ఇప్పటికే ఖరారు అయినట్టు తమకు విశ్వసనీయ సమాచారం ఉందన్నారు . నగర కేంద్రంగా దశాబ్దల తరబడి పేపర్ మిల్లు కాలుష్యం , గోదావరి జలాలపరిశుభ్రత , పరిరక్షణ పై ప్రజ సమస్యల పై ఉద్యమగళం వినిపిస్తున్నది రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజలను ఓటు అడిగే అర్హత అర్పిసి పార్టికి మాత్రమే వుందన్నారు. ప్రభుత్వం చిత్తశు ద్ధితో కార్పొరేషన్ కు ఎన్నికలు నిర్వహిస్తే ప్రజల మద్దత్తుతో అర్పిసి ఎన్నికల బరిలో ప్రధాన పోటీదారు గా నిలుస్తుందని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తెలిపారు. ఈ సభ లో అర్పిసి సెక్యులర్లు పంగులూరి బుచ్చిబాబు, వూటుకోరు వెంకట చలపతి, పి. కరిముల్లా, ఎస్. మహబూబ్ బాషా, అమిర్ బాషా , డి వి రమణమూర్తి , దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , కారుమూరి యుగంధర్ , గుడ్ల దుర్గా ప్రసాద్ , బసా సోనియా , కందివలస రమణ , లంక సత్యనారాయణ , చల్లా సాంబశివరావు , చల్లా వంశీ , తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామాల లో రోజూ పి జి ఆర్ ఎస్ కార్యక్రమం




**వై రామవరం/ గుర్తేడు, పెన్ పవర్, సెప్టెంబర్ 21 :** రెండు మండలాల్లో ఉన్న స్వర్ణ గ్రామాలలో పని దినాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు. రెండు మండలాల్లో ఉన్న స్వర్ణ గ్రామాలలో సోమవారం నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పని దినాలలో మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో ఆర్థికపరమైన అంశములు కాకుండా, గ్రామాలలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో న్యాయబద్ధంగా, త్వరితగతిన ప్రజా సమస్యలు పరిష్కారం




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 21:**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలని తెలుసుకుని, నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి, ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు జారీచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు ఎస్పీ(అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్ పలు పిటిషన్లను పరిశీలించి, బాధితులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొన్నారు. సోమవారం పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 26 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు కలవు.

## 50వ డివిజన్‌లోరూ.34.83 లక్షలతో స్పోర్ట్స్ పార్క్

**- ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**నగరంలోని యువత, క్రీడాకారుల అవసరాలకు అనుగుణంగా క్రీడా మౌలిక వసతులను విస్తరిస్తూ నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 50వ డివిజన్‌లో గ్లో గార్డెన్ పక్కన రూ.34.83 లక్షలతో అభివృద్ధి చేసిన స్పోర్ట్స్ పార్కును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ నగరంలో పార్కుల అభివృద్ధిలో భాగంగా ప్యాకేజ్-3 కింద సుమారు ఏడు పార్కులను రూ.2 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 50వ డివిజన్‌లోని ప్రాంగణాన్ని స్పోర్ట్స్ పార్కుగా తీర్చిదిద్దామన్నారు. ఎస్‌కేవీటీ కళాశాలలో శాప్ నుంచి రూ.20 లక్షలతో బాస్కెట్‌బాల్ కోర్టు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు మ్యాట్లపైనే జరుగుతున్నందున వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శాస్త్రీయంగా కరువు మండలాలను ప్రకటించాలి

**జిల్లా పీజీఆర్ఎస్ లో బిజెపి జనతా వారధి బృందం వినతి**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబరు 21:**ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, పంటల నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా, సమగ్రంగా కరువు ప్రభావిత మండలాలను గుర్తించి అధికారికంగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలని బిజెపి జనతా వారధి బృందం కోరింది. ఈమేరకు జిల్లా కలక్టరేట్ లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ లో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పేపకాయల కాశి, జనతా వారధి కో కన్వీనర్ యానాపు ఏసు, స్వామి సూర్య కిరణ్, మీనాక్షి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తనుబుద్ధి సూర్య భాస్కరరావు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దొడ్డా శ్రీను, రాజానగరం కిసాన్ మోర్చా అధ్యక్షులు సొడసాని సురేష్, అక్కిన గోపాలకృష్ణ, మార్గాని నాగబాబు, మారిశెట్టి హేమంత్ కుమార్, రామోజీ, శ్రీనివాస్, తదితరులు వినతి పత్రం అందజేసారు. కరువు మండలాలను ప్రకటించిన వెంటనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంట బీమా, ప్రత్యామ్నా య విత్తనాలు, తాగునీరు, పశు గ్రాసం, ఉపాధి చర్యలు అందేలా ముందస్తు కార్యాచరణ రూపొందిం చాలని వారు కోరారు. ఈ అంశాలపై తక్షణ చర్యలు తీసుకుని రైతులు, కౌలు రైతులు, గ్రామీణ ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. మండలాలు, గ్రామాల వారీగా పంట నష్టం, కరువు పరిస్థితులపై ప్రత్యేక సర్వే నిర్వహించా లని కోరారు. సాగు విస్తీర్ణం, ఎండిపోయిన పంటలు, పంట నష్టం, రైతుల వివరాలు నమోదు చేయాలని కోరారు. 33 శాతం లేదా అంతకంటే ఎక్కువ పంట నష్ట పోయిన రైతులకు నిబంధనల ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని, పంటల బీమా పరిహారం, ప్రత్యామ్నాయ విత్తనాలు, తదుపరి సాగుకు అవసరమైన సహాయం అందించాలని కోరారు. తాగునీటి కొరత ఉన్న గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసి, పాడైన బోర్లు, పైప్‌లైన్లను మరమ్మతు చేయాలని, పశువులకు మేత, తాగునీరు, పశువైద్య సేవలు అందించాలని కోరారు. రైతులు రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చెరువుల పూడికతీత, ఇంకుడు గుంతలు, చెక్‌డ్యామ్‌లు, ఫారం పాండ్ల నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలో నీటి లభ్యతను పరిశీలించి సాగునీటి ప్రణాళిక రూపొందించాలని, భూగర్భ జలాల పరిస్థితిని గ్రామాల వారీగా పరిశీలించి నీటి సంరక్షణ, రీచార్జ్ పనులు చేపట్టాలని కోరారు.

## చేపల పెంపకంలో ఆర్గులస్ వ్యాధి నివారణపై రైతులకు శిక్షణ.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 21.**డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం ఆధ్వర్యంలో చేపల పెంపకంలో ఆర్గులస్ వ్యాధి నివారణ మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎ. దేవివరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, చేపల పెంపకంలో ఆర్గులస్ వ్యాధి వల్ల చేపల పెరుగుదల మందగించడంతో పాటు, ద్వితీయ స్థాయి ఇన్ఫెక్షన్లు ఏర్పడి ఉత్పత్తి మరియు రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. అధిక ఉత్పత్తి సాధించాలంటే చేపల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆర్గులస్ వ్యాధికి సమగ్ర యాజమాన్య చర్యలు చేపట్టడం ఎంతో అవసరమని వివరించారు. శిక్షణలో భాగంగా చేపల్లో ఆర్గులస్ వ్యాధి లక్షణాలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. చేపల శరీరంపై ఆర్గులస్ పరాన్నజీవిని గుర్తించే విధానం, ఆర్గులస్ సంక్రమణ లక్షణాలు, అలాగే రెడ్ డిసీజ్ లక్షణాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. వ్యాధిని తొలిదశలోనే గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టడం ద్వారా చేపల నష్టాన్ని తగ్గించవచ్చని సూచించారు. అలాగే మూలికా ఆధారిత ఉత్పత్తిని ఉపయోగించే విధానం మరియు చేపల్లో ఆర్గులస్ సంక్రమణ నియంత్రణలో దాని వినియోగాన్ని శాస్త్రవేత్త డాక్టర్ ఎ. దేవివరప్రసాద్ రెడ్డి రైతులకు ప్రదర్శించారు. అదేవిధంగా సీప్రి ఆర్జిక్యూరే ఉత్పత్తిని ఉపయోగించే విధానం మరియు ఆర్గులస్ నియంత్రణకు రసాయన ఆధారిత చికిత్సను కూడా ప్రదర్శన ద్వారా వివరించారు. ఉత్పత్తులను ఉపయోగించే ముందు లేబుల్ సూచనలు, సిఫార్సు చేసిన మోతాదు మరియు భద్రతా జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చేపల చెరువుల్లో నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడం, చెరువు పరిశు భ్రతను పాటించడం, చేపల ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరిశీలించడం, వ్యాధి సోకిన చేపలను తొలిదశలో గుర్తించడం వంటి సమగ్ర ఆర్గులస్ యాజమాన్య చర్యలను రైతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఇ. రేఖ పాల్గొని రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించారు. రైతులు ఆర్గులస్ వ్యాధి గుర్తింపు, నివారణ మరియు నిర్వహణకు సంబంధించిన ప్రదర్శనలను ఆసక్తిగా పరిశీలించారు.

## రాజుపేటఅంగన్వాడీలో జాతీయపోషణమాసం



**వి.ఆర్.పురం పెన్.పవర్. సెప్టెంబర్.21:** వి.ఆర్.పురం కూనవరం,మండలాల ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు,అధికారి,వి.మల్లిక ఆధ్వర్యంలో9వ.జాతీయ పోషణ మాసం కార్యక్రమాలు ప్రారంబించారు. 9వ. జాతీయపోషణ మాసంకార్యక్రమాలో భాగంగామండ లంలోరాజుపేటఅంగన్వాడీ కేంద్రాములోసోమవారం 9వ.జాతీయ పోషణమాసం కార్యక్రమంనిర్వహి ంచడం జరిగింది.ఐ.సి.డి.ఎస్.సెక్టార్ సూపర్వైజర్,ఎ.నయో మిరాణి,మాట్లాడుతూ మునగాకుఅన్నివంటకాలలో వాడాలని, ఆరోగ్యానికి చాలామంచిదని,వాటిలోవిట మిన్స్,ఖనిజాలు పుష్కలంగాఉంటాయని, కాల్షియం ఐరన్,శాతంఎక్కువగాఉంటుందని ,అన్నారు.ఈకార్య క్రమంలోరాజుపేట పాఠశాల హెచ్.ఎం.కె.లక్ష్మినారా యణమాట్లాడుతూ వైవిద్యభరితమైనపోషకాహారం తీసుకోవడంద్వారా పిల్లలకుమెదడు ఎదుగుద లకు బలంఉంటుందని, అన్నారు.ప్రతిచిన్నా రికుపోషణ, తల్లిదండ్రు లప్రేమ,ప్రేరణఅవసర మని,అంగన్వాడీ బాలలే,రేపటి పౌరులని ,వివిధవిషయా లుపైఅవగా హనకల్పించారు .కాశీ,శాంతి ,స్వాతి,అంగన్వాడీ,కార్య కర్తలుమున గఆకుతోవం టకాలులోభా గంగాపోషకాహా రంతయారుచేసుకునే విధానాన్నివివ రించారు.మున గాకుతోకార ంపొడి,గారెలు ,పకోడీ తయారుచేయు విధానాన్నిప్రదర్శిం చడంజరిగిందని ,తెలిపారు.ఈకా ర్యక్రమం లో తల్లిదండ్రులు, డ్వాక్రామహిళలు,గ్రామ పెద్దలు,కిశోరిబా లికలు,యూత్,కమిటీ మెంబర్స్, తదితరులుపాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**


**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 21:**ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల ద్వారా సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి 320 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, ఇతర అధికారులు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. అర్జీల్లో వ్యక్తిగత, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఆరోగ్యం తదితర అంశాలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. కొన్ని సమస్యలను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపి, పరిష్కార మార్గాలను అన్వేషించి నిర్ణీత సమయంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో అర్జీదారులకు తమ అర్జీ పరిష్కార స్థితిని తెలుసుకోవడంతో పాటు, సమస్య పరిష్కారంపై తమ సంతృప్తి లేదా అభిప్రాయాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి తెలియజేసే విధానంపై అధికారులు అవగాహన కల్పించారు. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని పీజీఆర్ఎస్



ద్వారా అందే ప్రతి సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం చూపేలా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను టోల్‌ఫ్రీ నంబర్ 1100 ద్వారా లేదా మీసేవా వెబ్‌సైట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## మహిళా నాయకత్వ అభివృద్ధిపై అవగాహన






**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**ఆదివాసీ మహిళల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు, వారి హక్కులు, బాధ్యతలు, ఆరోగ్యం, విద్య, ఆర్థిక స్వావలంబన, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు మహిళా నాయకత్వ అభివృద్ధి వర్క్‌షాప్ నిర్వహించారు. చింతూరు గ్రామంలో సాఫీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంస్థ కోఆర్డినేటర్ ఎస్.కె. అహ్మద్ అలీ నేతృత్వం వహించారు. మండలంలోని 8 గ్రామాలకు చెందిన సుమారు 125 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, విద్య తదితర సమస్యలపై చర్చించారు. ఆదివాసీ మహిళలు తమ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వ శాఖలు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో మహిళలు క్రియాశీలకంగా భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ దొర, ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ సాయి చందు, ప్రభుత్వ గైనకాలజిస్ట్ డాక్టర్ శశికళ పాల్గొని మహిళలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు తమ సమస్యలు, అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సాఫీడ్ సంస్థ ఆర్గనైజర్లు బంగారు జానకి, నాగరాజు, అంజలి, కీర్తి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ యాజమాన్యం 100 మీటర్ల నిబంధన ఉల్లంఘన...

- ఊరికి దూరంగా వైన్ షాప్ ఉండాలని జనసేన డిమాండ్



**కూనవరం,పెన్ పవర్ సెప్టెంబర్ 21.** మండల కేంద్రంలో ప్రస్తుతం కొనసా గుతున్న వైన్ షాప్ వల్ల ప్రజలు తీ వ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని అక్కడ నుంచి మార్చి ఊరికి చివర ఏర్పాటు చేయాలని జనసేన వైస్ ఎంపీపీ బండారు సాంబశివరా వు,దాసరి నరేంద్ర,మల్లంపల్లి హే మంత్,ఎంపీడీవో జగన్నాథ రావు కు వినతి పత్రం ఇచ్చారు.వైన్ షాప్ ఉన్న చోటు ప్రభుత్వ నిబంధ నలకు విరుద్ధంగా బస్టాండ్,చర్చి,బాలికల హాస్టల్ దగ్గర లో వంద మీటర్ల లోప ల నిబంధన ప్రకారం,100 మీటర్ల దూరం మెయిన్ రోడ్డుకు ఉండాలి. కానీ మెయిన్ రోడ్డు పైనే ఏర్పాటు చేశారని దీనివల్ల బస్టాండ్ లో ప్రయాణికులకు,వాహనదారులకు, హాస్పటల్ కి వెళ్లే రోగులకు,హైస్కూ ల్ కి వెళ్లే విద్యార్థులకు,చర్చికి వెళ్లే భక్తులకు అందరికీ ఇబ్బందిగా మా రిందని అన్నారు.కాబట్టి ప్రజా ప్ర యోజనాలను దృష్టిలో పెట్టుకొని వైన్ షాపును ఉన్న చోటు నుండి తరలించి జనసంచారం లేని ఊరు చివర ఏర్పాటు చేయాలని కోరారు. వైన్ షాపుల రెన్యూవల్ కోసం ఏర్పాటు చేసిన ఈ గ్రామ సభలో ఈ మేరకు తీర్మానం చేయడం జరి గింది.ఈ తీర్మానాన్ని ఉన్నతాధికా రులకు నివేదిస్తానని ఎంపీడీవో చెప్పారు.ఈ సభలో తెలుగుదేశం మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్క ర్ రావు,వైసీపీ నాయకులుకొమ్మాని మోహన్ రావు,ఎంపీటీసీ కొమ్మని అనంతలక్ష్మి,కొమ్మాని సునీత,టేకు లబోరు,కూనవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనార్ధన స్వామి వారిని దర్శించుకున్న అన్నవరం ఆలయ అర్చకులు



**ఆలమూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి వారిని అన్నవరం దేవస్థానం అర్చకులు కుటుంబ సమేతంగా సోమవారం దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు స్వామి వారి విశిష్టతను, క్షేత్ర మహత్యాన్ని వివరించారు.ఆలమూరులోని జనార్ధన స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. స్వామివారిని చూస్తుంటే మనసు భక్తి పారవశ్యంతో నిండిపోతుందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# ఏపీ సూపర్ యాప్‌తో పరిపాలనా సామర్థ్యం పెంపు

- పనుల కేటాయింపు, పర్యవేక్షణకు సమర్థవంతమైన వేదికగా వినియోగించాలి
- అడవితల్లి బాటకు శాఖల వారీగా ముందస్తు కార్యాచరణ చేపట్టాలి
- జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్




**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ సూపర్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల నిర్వహణ, పర్యవేక్షణను మరింత సులభతరం చేసి పరిపాలనలో జవాబుదారీతనం, సామర్థ్యాన్ని పెంపొందించాలని పోలవరం ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.
పోలవరం జిల్లాలోని అన్ని శాఖల విభాగాధిపతులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది ఏపీ సూపర్ యాప్‌లో నమోదు చేసుకుని చురుగ్గా వినియోగించాలని సూచించారు. ఉన్నతాధికారుల నుంచి అప్పగించే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు.
పనుల కేటాయింపు, పర్యవేక్షణ, పురోగతి పరిశీలన, సకాలంలో చర్యలు తీసుకోవడం, అమలు వివరాలను నమోదు చేయడం వంటి అంశాలకు ఏపీ సూపర్ యాప్‌ను సమర్థవంతమైన వేదికగా ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వ సేవలు, కార్యక్రమాల అమలులో వేగం, పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**త్వరగా నమోదు పూర్తి చేయాలి**

గూగుల్ ప్లే స్టోర్‌లో 'ఏపీ సూపర్ యాప్'ను శోధించి యాప్‌ను ఏర్పాటు చేసుకుని, 'సైన్ అప్' ద్వారా సంబంధిత శాఖ, హోదా, రిపోర్టింగ్ అధికారి, మొబైల్ నంబర్, ఈమెయిల్, పాస్‌వర్డ్ తదితర వివరాలను నమోదు చేయాలని సూచించారు. వివరాల పరిశీలన అనంతరం అనుమతి లభించిన తర్వాత 'సైన్ ఇన్' ద్వారా యాప్‌లోకి ప్రవేశించవచ్చని తెలిపారు.
జిల్లాలోని అన్ని శాఖల అధికారులు వీలైనంత త్వరగా నమోదు ప్రక్రియను పూర్తి చేసి, అధికారిక పనుల నిర్వహణకు యాప్‌ను నిరంతరం వినియోగించాలని కోరారు. యాప్ ద్వారా అప్పగించిన పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయడం ద్వారా పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.
యాప్ వినియోగంలో సందేహాలు లేదా సాంకేతిక సమస్యలు ఎదురైతే జాయింట్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది ఆనంద్ లేదా సాంకేతిక బృందానికి చెందిన యశ్వంత్‌ను సంప్రదించాలని తెలిపారు.

**అడవితల్లి బాటకు అధికారులంతా సన్నద్ధం కావాలి**

అడవితల్లి బాట కార్యక్రమం నేపథ్యంలో సెప్టెంబర్ 26న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన ఉండే అవకాశం ఉన్నందున అధికారులు పూర్తి సన్నద్ధతతో ఉండాలని జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ సూచించారు. గతంలో నిర్వహించిన ఉన్నతస్థాయి పర్యటనల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
కార్యక్రమానికి సంబంధించి శాఖల వారీగా బాధ్యతలు, అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రత, రవాణా, పారిశుధ్యం, వైద్య సేవలు తదితర అంశాలపై ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## గురజాడ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం





- 164వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు
- జేసీ సూరపాటి ప్రశాంత్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**మహాకవి, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ అన్నారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో 164వ గురజాడ అప్పారావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌తో పాటు అధికారులు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జేసీ సూరపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సమాజంలోని సామాజిక దురాచారాలను ప్రశ్నించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడని కొనియాడారు. ఆయన రచనలు సమాజంలో మార్పు, మానవతా విలువల ఆవశ్యకతను చాటిచెప్పాయని తెలిపారు."దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అనే గురజాడ సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. యువత గురజాడ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మానవతా విలువలు, సామాజిక బాధ్యత, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఆర్డీవో కె. స్వాతి, ఏపీవో జనరల్ డీఎన్వీ రమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వరి, డ్వామా పీడీ రాంప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామమోహన్‌రావు, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ దాసరి రత్నాకరరావు, ఐసీడీఎస్ పీడీ కె. ఉమా, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, జిల్లా ట్రెజరీ అధికారి కుమార్, డీసీహెచ్‌ఎస్ సాంబశివరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నరేంద్రకుమార్, రబ్బర్ బోర్డు అధికారి దేవదానం, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, డాక్టర్ నీలిమ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఐటీడీఏ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 25న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం




**1--19 సంవత్సరాల వయస్సు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు**

**కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 21:**
పిల్లల్లో నులిపురుగుల నివారణతో పాటు రక్తహీనతను అరికట్టేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు 25న జిల్లాలోని 1--19 సంవత్సరాల వయస్సు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి తెలిపారు. పిజిఆర్ఎస్ హాల్లో ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను సోమవారం కలెక్టర్ ఆవిష్కరించారు. ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రను తీసుకోవడం ద్వారా నులిపురుగుల వల్ల కలిగే ఇబ్బందులను నివారించడంతో పాటు పిల్లల్లో రక్తహీనతను తగ్గించేందుకు దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఐసీడీఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.పి.కోమల మాట్లాడుతూ సెప్టెంబరు 25న జిల్లాలోని 3,400 అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 1--19 సంవత్సరాల వయస్సు గల 4,46,865 మంది పిల్లలను లక్ష్యంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న పిల్లలకు ఆయా విద్యాసంస్థల్లోనే ఆల్బెండజోల్ మాత్రను అందించనున్నట్లు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా ప్రోగ్రాం అధికారి డా.హరిశ్చంద్ర ప్రసాద్ తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో చేరని పిల్లలకు వారి పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్ర అందిస్తామని చెప్పారు. సెప్టెంబరు 25న మాత్ర తీసుకోలేని పిల్లలకు అక్టోబరు 5న నిర్వహించే మాప్-అప్ రోజున ఆల్బెండజోల్ మాత్ర అందిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలు, కళాశాలలకు పంపించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఐసీడీఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వీఓఏల సమస్యలు పరిష్కరించాలి




**డీఆర్‌డీఏ పీడీ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా**

**సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్తాం**

**యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణరెడ్డి**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 21:**వెలుగు యానిమేటర్ల (వీఓఏ) సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం రంపచోడవరంలోని డీఆర్‌డీఏ పీడీ కార్యాలయం వద్ద వీఓఏలు ధర్నా నిర్వహించారు. పోలవరం జిల్లా పరిధిలోని తొమ్మిది మండలాలకు చెందిన వీఓఏలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వెలుగు యానిమేటర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరగాటి రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ వీఓఏలపై పని ఒత్తిడి రోజురోజుకూ పెరుగుతోందని, దీంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీఓఏల సమస్యల పరిష్కారం కోసం డీఆర్‌డీఏ పీడీ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టినట్లు చెప్పారు.ఆందోళన అనంతరం డీఆర్‌డీఏ పీడీ సానుకూలంగా స్పందించి అన్ని మండలాల బాధ్యులతో మాట్లాడారని రామకృష్ణరెడ్డి తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం సెర్ప్‌కు లేఖ రాసి పంపుతామని, వీఓఏ యూనియన్‌తో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి సమాచారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. వీఓఏలకు సంబంధించిన ఇతర సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.
అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే జిల్లాలోని వీఓఏలందరూ సమ్మెలోకి వెళ్తామని పేర్కొంటూ అధికారులకు రాతపూర్వకంగా లేఖ అందజేసినట్లు రామకృష్ణరెడ్డి తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో చేపట్టే ఆందోళనలకు వీఓఏలందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నరసింహ, చంద్రశేఖర్, నాగలక్ష్మి, జ్యోతి, భవాని, చిన్నితల్లి, శైలజతో పాటు తొమ్మిది మండలాలకు చెందిన వీఓఏలు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ పోరులో భారత్ vs శ్రీలంక: ఆసియా గేమ్స్ ఫైనల్ మ్యాచ్ ఎప్పుడు, ఎక్కడ చూడాలంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా గేమ్స్ 2026 మహిళల క్రికెట్ విభాగంలో అత్యంత కీలక ఘట్టం ఆసన్నమైంది. పసిడి పతకం కోసం డిఫెండింగ్ ఛాంపియన్ భారత మహిళల క్రికెట్ జట్టు శ్రీలంక మహిళల జట్టు (మంగళవారం, సెప్టెంబర్ 22) హోరాహోరీగా తలపడనున్నాయి. జపాన్‌లోని నిషిన్‌లో ఉన్న కోరోగీ స్పోర్ట్స్ పార్క్ వేదికగా ఈ చారిత్రాత్మక ఫైనల్ పోరు జరగనుంది.

**అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు భారత్, లంక:**

భారత్ ఘన విజయం: బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో ఓపెనర్ షెఫాలీ వర్మ కేవలం 49 బంతుల్లోనే అజేయంగా 100 పరుగులు చేసి రికార్డు సెంచరీతో విరుచుకుపడింది. దీంతో భారత్ 20 ఓవర్లలో 195/4 పరుగులు చేయగా.. బంగ్లాదేశ్‌ను 81 పరుగులకే ఆలౌట్ చేసి 114 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఇదే మ్యాచ్‌లో స్మృతి మంధాన మహిళల టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించింది.

శ్రీలంక ఊచకోత: పాకిస్థాన్‌తో జరిగిన మరో సెమీఫైనల్‌లో శ్రీలంక కెప్టెన్ చమరి అతపత్తు (50 బంతుల్లో 83 నాటౌట్) చెలరేగడంతో 178 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 2 వికెట్లు కోల్పోయి ఛేజ్ చేసింది.

**మరోసారి ఆసియా కప్ రిపీట్:**

ఈనెల ఆరంభంలో దుబాయ్‌లో జరిగిన మహిళల ఆసియా కప్ 2026 ఫైనల్‌లోనూ భారత్ వర్సెస్ శ్రీలంక జట్లే పోటీపడ్డాయి. ఆ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించి ట్రోఫీ గెలుచుకుంది. ఇప్పుడు ఆసియా గేమ్స్ ఫైనల్లోనూ ఈ రెండు జట్లు తలపడతుండటం విశేషం. 2022 హ్యాంగ్‌జౌ ఆసియా గేమ్స్‌లో స్వర్ణం గెలుచుకున్న టీమిండియా, ఈసారి కూడా టైటిల్‌ను నిలబెట్టుకోవాలని పట్టుదలతో ఉంది. శ్రీలంక జట్టు ఆసియా గేమ్స్‌లో తమ తొలి క్రికెట్ గోల్డ్ మెడల్ సాధించాలని భావిస్తోంది.

**హెడ్ టు హెడ్ రికార్డు:**

మొత్తం మ్యాచ్‌లు: 32
భారత్ విజయం: 26
శ్రీలంక విజయం: 5
ఫలితం లేనిది: 1

**కీలక ఆటగాళ్లు:**


భారత జట్టు తరఫున ఫామ్‌లో ఉన్న షెఫాలీ వర్మ, స్మృతి మంధాన, కెప్టెన్ హర్మాన్‌ప్రీత్ కౌర్, ఆల్ రౌండర్ దీప్తి శర్మ మ్యాచ్ విన్నర్లుగా మారనుండగా.. శ్రీలంక జట్టు పూర్తిగా వారి స్టార్ కెప్టెన్ చమరి అతపత్తుపై ఆధారపడి ఉంది.

**మహిళల ఆసియా గేమ్స్ 2026 ఫైనల్ వివరాలు:**

తేదీ: సెప్టెంబర్ 22, 2026 (మంగళవారం)
సమయం: ఉదయం 10:30 గంటలకు (IST) (జపాన్ కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:00 గంటలకు)
వేదిక: కోరోగీ స్పోర్ట్స్ పార్క్, నిషిన్, జపాన్
టీవీ ప్రసారం: భారత్‌లో Sony Sports Network ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం కానుంది.
లైవ్ స్ట్రీమింగ్: SonyLIV యాప్, వెబ్‌సైట్‌లో లైవ్ చూడవచ్చు.

# CSKలో సంచలన మార్పు.. జహీర్ ఖాన్‌కు హెడ్ కోచ్ బాధ్యతలు!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ కొత్త హెడ్ కోచ్‌గా భారత మాజీ దిగ్గజ పేసర్ జహీర్ ఖాన్ ను నియమించింది. గత 18 ఏళ్లుగా సీఎస్కేతో సుదీర్ఘ అనుబంధం ఉన్న స్టీఫెన్ ఫ్లెమింగ్ ఆ పదవి నుంచి తప్పుకోవడంతో జహీర్ ఖాన్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు.

**లెఫ్ట్ ఆర్మ్ టేకింగ్ ఓవర్.. సీఎస్కే గ్రాండ్ వెల్కమ్:**

ఇంగ్లాండ్ కోచ్‌గా ఫ్లెమింగ్: 18 ఏళ్ల పాటు సీఎస్కే కోచింగ్ సెటప్‌లో కీలక పాత్ర పోషించి ఎన్నో ట్రోఫీలను అందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్, జులైలో ఇంగ్లాండ్ పురుషుల టెస్టు జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సీఎస్కేతో తన బంధాన్ని ముగించడంతో ఫ్రాంచైజీ జహీర్‌ను ఎంచుకుంది. 2017లో ఐపీఎల్ నుంచి ఆటగాడిగా రిటైర్ అయిన తర్వాత జహీర్ ఖాన్ వివిధ ఫ్రాంచైజీలలో కీలక బాధ్యతలు నిర్వర్తించాడు.

**మెంటార్‌గా జహీర్ అనుభవం:**

ముంబై ఇండియన్స్ : ముంబై ఇండియన్స్‌కు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ ఆపరేషన్స్ గా, ఆ తర్వాత హెడ్ ఆఫ్ గ్లోబల్ డెవలప్‌మెంట్‌గా సేవలందించాడు.

లక్నో సూపర్ జెయింట్స్ : ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా వ్యవహరించాడు.

ఐపీఎల్ కెరీర్: ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB), ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 100 మ్యాచ్‌లు ఆడిన జహీర్ 27.27 సగటుతో 102 వికెట్లు పడగొట్టాడు.

అంతర్జాతీయ రికార్డు: టీమిండియా తరఫున మూడు ఫార్మాట్లలో కలిపి ఏకంగా 610 అంతర్జాతీయ వికెట్లు సాధించాడు.

ఐదుసార్లు ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకున్న చెన్నై సూపర్ కింగ్స్, 2027 సీజన్ కోసం జహీర్ ఖాన్ మార్గదర్శకత్వంలో ఒక కొత్త శకానికి శ్రీకారం చుట్టింది. జహీర్ సుదీర్ఘ క్రికెటింగ్ విజన్ సీఎస్కే యువ బౌలర్లకు, జట్టు విజయాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.

## 700 గ్రాముల బరువుతో ఫైనల్ ఛాన్స్ మిస్: రింగ్‌లోనే ఏడ్చేసిన సుచిక.. కాంస్యంతో సరి!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా గేమ్స్ 2026 లో భారత మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ సుచిక తరియాల్ ( చారిత్రాత్మక విజయం సాధించినప్పటికీ, తీవ్ర గుండెకోతకు గురైంది. మహిళల ట్రెడిషనల్ 60 కేజీల సెమీఫైనల్‌లో అద్భుత ప్రదర్శన చేసినా, విచిత్రమైన వెయిట్ రూల్ కారణంగా ఆమె రజతం/పసిడి పోరుకు దూరమై కాంస్య పతకంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ఫలితంతో తీవ్ర నిరాశ చెందిన సుచిక మ్యాచ్ ముగియగానే మ్యాట్‌పైనే ఒక్కసారిగా ఏడ్చేసింది.

**1000 డాలర్లు చెల్లించి ఛాలెంజ్ చేసినా:**

సింగపూర్‌కు చెందిన హ్యూ హూన్ టియో తో జరిగిన ఈ సెమీఫైనల్ పోరు అత్యంత ఉత్కంఠభరితంగా కొనసాగింది.

రెగ్యులర్ రౌండ్లు టై: ఇద్దరు ఫైటర్లు చెరో రౌండ్‌లో ఆధిపత్యం చెలాయించడంతో ఓవర్ టైమ్‌కు మ్యాచ్ వెళ్లింది. ఓవర్ టైమ్ తర్వాత కూడా విజేత ఎవరో స్పష్టంగా తేలకపోవడంతో తొలిగా టియోను విజేతగా ప్రకటించారు.

భారత్ రివ్యూ ఛాలెంజ్: రెఫరీ నిర్ణయాన్ని నిరసిస్తూ భారత మేనేజ్‌మెంట్ వి1,000 డాలర్లు (సుమారు ?84,000) ఆర్బిట్రేషన్ ఫీజు చెల్లించి సవాలు చేసింది. ఆరుగురు న్యాయనిర్ణేతలు రీ-రివ్యూ చేసి మ్యాచ్‌ను డ్రా (Draw)గా ప్రకటించారు.

**విజేతను తేల్చిన 700 గ్రాముల బరువు:**

ఇంటర్నేషనల్ మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్ ఫెడరేషన్ నిబంధనల ప్రకారం మ్యాచ్ రీ-రివ్యూ తర్వాత కూడా టై అయితే ఉదయం జరిగిన వెయిట్-ఇన్ ఆధారంగా తక్కువ బరువు ఉన్న ఫైటర్‌ను విజేతగా ప్రకటిస్తారు.

తక్కువ బరువుతో టియోకు లబ్ధి: సుచిక ఉదయం 59.2 కేజీల బరువు ఉండగా, సింగపూర్ ప్లేయర్ టియో 58.5 కేజీల బరువు ఉంది.

700 గ్రాముల తేడాతో: కేవలం 700 గ్రాములు తక్కువ బరువు ఉన్నందున టియోను విజేతగా ప్రకటించి ఫైనల్‌కు పంపారు. దీంతో సుచిక కాంస్య పతకానికి పరిమితమైంది.

**ఇది అన్యాయం.. కానీ దేశం కోసం గర్వపడుతున్నా:**

తీర్పు వినగానే తీవ్ర భావోద్వేగానికి గురైన సుచిక, నేను ఈ మ్యాచ్ గెలిచానని భావించాను.. ఫలితాన్ని అంగీకరించలేకపోతున్నాను, ఇది నాకు అన్యాయంగా అనిపించింది. కానీ దేశం కోసం కాంస్యం సాధించినందుకు సంతోషంగా ఉందని ఆవేదన వ్యక్తం చేసింది. హర్యానాలోని రోహ్‌తక్ జిల్లా కిలోయ్ గ్రామానికి చెందిన సుచిక, చిన్నతనంలో రోడ్డుపై వేధింపులను ఎదుర్కొని స్వీయ రక్షణ కోసం కాంబ్యాట్ స్పోర్ట్స్‌లోకి వచ్చి నేడు ఆసియా గేమ్స్ పీఠం ఎక్కింది.

**చరిత్ర సృష్టించిన సుచిక:**

ఓటమి బాధ పక్కనబెడితే, ఆసియా గేమ్స్ చరిత్రలో మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్ (వీహూ) విభాగంలో భారత్‌కు తొలి పతకం అందించిన అథ్లెట్‌గా సుచిక తరియాల్ చరిత్ర పుటలకెక్కింది. సుచిక సాధించిన ఈ కాంస్యంతో ఆసియా గేమ్స్ 2026లో భారత పతకాల సంఖ్య 6కు (4 వెండి, 2 కాంస్యం) చేరింది.

# దసరాకు వస్తే హిట్టే.. మరి ఈసారి?

టాలీవుడ్ లో కొంతమంది హీరోలకు కొన్ని సీజన్లతో స్పెషల్ రిలేషన్ ఉంటుంది. సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ కు సంక్రాంతి అలాంటి సీజన్ అయితే.. దసరా కూడా కలిసొచ్చిన సందర్భాలు ఉన్నాయి. దాదాపు 40 ఏళ్ల సినీ జర్నీలో ఆయన దసరా సమయంలో చాలా తక్కువ సినిమాలతోనే ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కానీ వచ్చిన ప్రతిసారీ బాక్సాఫీస్ దగ్గర తన మార్క్ చూపించారు. ఇప్పుడు మరోసారి దసరా సీజన్ లో వెంకీ సినిమా రాబోతుండటంతో ఆ సెంటిమెంట్ పై చర్చ మొదలైంది.వెంకటేష్ ఇప్పటివరకు దసరా సీజన్ ను టార్గెట్ చేస్తూ నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. వాటిలో ఎక్కువ సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. దీంతో దసరా సీజన్ కూడా వెంకీకి కలిసొచ్చే టైమ్ గా మారింది. 2000లో వచ్చిన జయం మనదేరా అందుకు బెస్ట్ ఎగ్జాంపుల్. అక్టోబర్ లో దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆ సినిమా భారీ విజయాన్ని అందుకుంది.వెంకటేష్ కెరీర్ లో గుర్తుండిపోయే చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. యాక్షన్, ఎమోషన్ తో సాగిన ఆ సినిమా అప్పట్లో ప్రేక్షకులను థియేటర్లకు బాగానే రప్పించింది. ఆ తర్వాత 2007లో తులసితో మరోసారి దసరా బరిలోకి దిగారు వెంకటేష్. బోయపాటి శ్రీను





దర్శకత్వంలో తెరకెక్కిన ఆ సినిమా యాక్షన్ తో పాటు కుటుంబ ప్రేక్షకులకు నచ్చే అంశాలతో వచ్చింది. దసరా సెలవులను క్యాష్ చేసుకున్న ఆ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. 2008లో చింతకాయల రవితో మరోసారి ఇదే సీజన్ లో సందడి చేశారు.ఆ సినిమా గత రెండు చిత్రాల రేంజ్ లో విజయం సాధించకపోయినా.. ప్రేక్షకులను అలరించింది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయింది. ఇలా దసరా సీజన్‌లో వెంకటేష్ కు వచ్చిన సినిమాలను చూస్తే.. ఎక్కువ సందర్భాల్లో మంచి రిజల్ట్సే కనిపిస్తాయి. అందుకే ఇప్పుడు రాబోతున్న కొత్త సినిమాపై కూడా ఆ సెంటిమెంట్ చర్చగా మారింది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వెంకటేష్ నటిస్తున్న ఆదర్శ కుటుంబం ఈసారి దసరా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. కుటుంబ కథతో పాటు యాక్షన్, కామెడీ ఎలిమెంట్స్ తో తెరకెక్కుతోంది.ముందు అక్టోబర్ 2న విడుదల చేయాలనే ఆలోచన ఉండగా.. దసరా సెలవులను యూజ్ చేసుకునేలా పండుగ వారంలో విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే వచ్చిన టీజర్ సినిమాపై హైప్ పెంచింది. త్రివిక్రమ్ డైలాగ్స్, వెంకటేష్ యాక్టింగ్ కలిస్తే ఎలా ఉంటుందనే ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది. పైగా దసరా సీజన్ వెంకీకి గతంలో మంచి రిజల్ట్స్ ఇచ్చిన సందర్భాలు ఉండటంతో అంచనాలు మరింత పెరుగుతున్నాయి.అయితే గత రికార్డులు కొత్త సినిమాకు విజయాన్ని ఫిక్స్ చేయవని చెప్పాలి. ఈసారి కథ, కామెడీ, వెంకటేష్ యాక్టింగ్, త్రివిక్రమ్ టేకింగ్ తో పాటు దసరా సెలవులను సినిమా ఎంతవరకు యూజ్ చేసుకుంటుందనేదే మెయిన్. గతంలో దసరా సెంటిమెంట్ ను సక్సెస్ గా మార్చుకున్న వెంకీ.. ఈసారి ఆదర్శ కుటుంబంతో ఆ జోష్ ను కంటిన్యూ చేస్తారా అనేది వేచి చూడాలి.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965